ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
20.9.2025
సంపుటి : 22
సంచిక : 02
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## శ్రీకాకుళంలో స్కూల్ దత్తత

### మంత్రి రామ్మోహన్ నాయుడుకు లోకేశ్ అభినందనలు



**అమరావతి, (నినాదం):**శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలో దశాబ్దాల చరిత్ర ఉన్న ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దత్తత తీసుకోవడంపై మంత్రి ➤ 2వ పేజిలో..

## స్కూళ్ల సెలవుల్లో మార్పులు

### 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు



**అమరావతి, (నినాదం):** స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని

2

## రాజమండ్రి నుంచి తిరుపతికి విమానం




## అన్ని నదులు అనుసంధానిస్తా

# కరవన్నదే... లేకుండా చేస్తా

### అప్పుడు వాజ్‌పేయికి సలహా ఇచ్చా... ఇప్పుడు మోదీకి నేనే చెప్పా :చంద్రబాబు

**ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి తన గొప్పలు చెప్పుకున్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు నీటిపారుదల, ప్రాజెక్టులపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారిగా అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించానని తెలిపారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు లిఫ్ట్ ద్వారా శ్రీశైలం ఎడమ కాల్వ ద్వారా నీళ్లిచ్చామని తెలిపారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని గతంలో అప్పటి ప్రధాని వాజ్‌పేయీకి సూచించానని చంద్రబాబు తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో అది ముందుకు సాగలేదని పేర్కొన్నారు. అందుకే నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి కూడా సూచించానని అన్నారు.**



**అమరావతి, (నినాదం):** నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారని తెలిపారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని పేర్కొన్నారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసం ధానం చేపడతామని అన్నారని తెలిపారు. నదుల అనుసం ధానం బాధ్యత ఎన్డీయే తీసుకుంటుందని స్పష్టం చేశారు. 2020కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టులను గత ప్రభుత్వం చెడగొట్టిందని అన్నారు. వాటిని పూర్తిచేసే బాధ్యత తనకు దక్కడం పూర్వజన్మసుకృతమని వ్యాఖ్యానించారు. నదులు అనుసంధానించి నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాల న్నారు. నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని చంద్రబాబు అన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగు తా యని చెప్పారు. పదేళ్లలో 439 టీఎం సీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. డిసెంబర్ 25 నాటికి పోల వరం డయాఫ్రమ్ వాల్ పూర్తిచేస్తామని వెల్లడించారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మసార్థకమైందని చెప్పారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు అన్నారు. అదే వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. ఈ ఏడాది నీటి పారుదలకు రూ.12,454 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతా మన్నారు. మేజర్, మీడియం జర్వాయ ర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయని తెలిపారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు... ఏర్పాట్లు పూర్తి

### టీటీడీ ఈవో అనికుమార్



**అమరావతి, (నినాదం):**తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంతో పాటు టీటీడీలోని అన్ని విభాగాల సమన్వయం కోసం చివరి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించామని తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు అందించాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. ఈనెల 28న సాయంత్రం 6:30 గంటలకు శ్రీవారి గరుడసేవ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ధ్వజారోహణం రోజున సీఎం చంద్రబాబు నాయుడు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని టీటీడీ ఈవో పేర్కొన్నారు. రూ 5.5 కోట్లతో విద్యుత్ దీపాలంకరణలు, ఇంజనీరింగ్ పనులు చేశామని, దాతలు సహకారంతో రూ 3.5 కోట్లతో పుష్పాలంకరణలు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనుల కోసం అదనపు సిబ్బందిని ➤ 2వ పేజిలో..

## సాయుధ పోరాట విరమణ

# ఆలోచనే లేదు

- మావోయిస్టు నేత జగన్ కీలక ప్రకటన!!
- బహిరంగ ప్రకటనకు ఖండన



**హైదరాబాద్, (నినాదం):**కామ్రేడ్ సోను పద్ధతిపై అధికారిక ప్రతినిధి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. సోను అనుసరించిన పద్ధతి అర్థం కావటం లేదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఉద్యమాన్ని విడిచిపెట్టాలని భావిస్తే పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని చెప్పారు. తన అభిప్రాయాన్ని పార్టీ విభాగాలకు పంపించి ఉంటే జవాబులు దొరికేవి అన్నారు. అది చేయకుండా, ఈ విధంగా బహిరంగంగా ప్రకటిస్తే పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుతుందని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టమే తప్ప ఉపయోగపడదని పార్టీ తేల్చి చెప్పింది. "దేశంలోని ఏ పార్టీ అయినా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని చూస్తారా." అని జగన్ ప్రశ్నించారు. అటువంటిది, రహస్య పార్టీ, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన యుద్ధ చర్యలు అమలు అవుతున్న వేళ మంచిగా ఆలోచించేవారు ఇలా చేయరని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలోపై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, అనవసరంగా నష్టపోవాలని ఎవరూ అనుకోవడం లేదని పార్టీ తెలిపింది. అయితే, ఈ సమస్యకు పరిష్కారం బహిరంగ ప్రకటనలతో అయ్యేది కాదని, భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు సహజంగానే జరుగుతాయని అర్థం చేసుకోవాలని సూచించింది. కామ్రేడ్ సోను ప్రకటన పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని, దీనితో గందరగోళ పడాల్సిన అవసరం లేదని అధికార ప్రతినిధి తేల్చిచెప్పారు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యం అన్నారు. ఫాసిస్ట్ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలి అని పార్టీ తన శ్రేణులకు, విప్లవ అభిమానులకు పిలుపునిచ్చింది. ➤ 2వ పేజిలో..

## మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఇడి

### షెల్ కంపెనీల వివరాలు రాబుడుతున్న అధికారులు

**అమరావతి, (నినాదం):**ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఢిల్లీలో గత పది రోజులుగా ఈడీ, ఆదాయ పన్ను శాఖ అధికారుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో సిట్ అధికారులు మూడు ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన అంశంపై ఆరా తీశారు. కాగా, నాలుగు రోజులు క్రితం ఊఉ అధికారులు విజయవాడ వచ్చి సిట్ అధిపతి రాజశేఖర్ బాబుతో చర్చలు జరిపారు. మూడు ఛార్జిషీట్లు, షెల్ కంపెనీల వివరాలు, సీజ్ చేసిన స్థిర, చరాస్తుల వివరాలను ఊఉ అధికారులు సేకరించారు. ఆ తర్వాత గురువారం నాడు ఏక కాలంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సువర్ణ దుర్గ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై దాడులు చేశారు. అలాగే సికింద్రాబాద్ లోని రావు సాహెబ్ బూరుగు మహదేవ్ జ్యువెల్లరీస్ సహా మరో కంపెనీలో ఈడీ అధికారులు శుక్రవారం ఉదయం సోదాలు చేపట్టారు. అంతేకాకుండా, చెన్నైలోని మోహన్ లాల్ జ్యువెల్లరీస్ ➤ 2వ పేజిలో..



## వైసీపీకి బిగ్‌షాక్

### చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్సీలు



**అమరావతి, (నినాదం):** వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ముగ్గురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరారు. ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో బల్లి కల్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్ టీడీపీ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే వారు వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. టీడీపీలో చేరిన సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మా రాజీనామాలను ఇప్పటివరకు ఆమోదించలేదని తెలిపారు. రాజీనామాల ఆమోదం కోసం ఆరు నెలలుగా వేచి చూశామని పేర్కొన్నారు. రాజీనామా ఆమోదిస్తారన్న ➤ 2వ పేజిలో..

## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు


### అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా

### అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా



**హైదరాబాద్, (నినాదం):** తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణహిత బ్యారేజ్ నిర్మా ణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్దపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ➤ 2వ పేజిలో..

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ, (నినాదం):**పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని ➤ 2వ పేజిలో..

## అరచేతిలో వైకుంఠం చూపించి ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

### మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

### అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, (నినాదం):**అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ➤ 2వ పేజిలో..



## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

### ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ, (నినాదం) :**ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ ➤ 2వ పేజిలో..



## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

### మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

**అమరావతి, (నినాదం):** ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ➤ 2వ పేజిలో..



## మద్యం కుంభకోణంలో
# కూపీ లాగుతున్న ఇడి

ప్రైవేట్ లిమిటె-డ్, ది ఇండియా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమి-టె-డ్‌పైనా దాడులు చేశారు. అయితే, ఈ దాడుల్లో హైదరాబాద్ లోని మహదేవ్ జ్యువెల్లరీస్, చెన్నైలోని బంగారం షాపుల్లో కీలక డేటాను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చేందుకు బిల్లులు జారీ చేసి చెల్లింపులు జరిపినట్లు గుర్తించిన ఈడీ అధికారులు.. దానికి సంబంధించిన కీలక డేటాను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.175కోట్ల విలువైన బంగారు నాణేలు ఎవరి కోసం కొనుగోలు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. స్వాధీనం చేసుకున్న డేటా, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. పూర్తి నివేదికను ఢిల్లీలో ఉన్న ఉన్నతాధికారులకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు ఈడీ అధికారులు. నివేదికను పూర్తిస్థాయిలో రూపొందించి పంపే సమయంలో సిట్‌ను ఈడీ అధికారులను సంప్రదిస్తున్నారు. మద్యం కుంభకోణంలో కొన్ని లావాదేవీలపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెరట్ దృష్టి సారించింది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో ఊఉ అధికారులు నివేదికను రూపొందించే పనిలో పడ్డారు. అయితే, ఈడీ దాడులు ప్రారంభం కావడంతో నిన్నంతా తాడేపల్లి ప్యాలెస్‌లో ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ రోజు ఉద యం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో బెంగ ళూరుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారని తెలుస్తోంది.

## సాయుధ పోరాట
# విరమణ ఆలోచనే లేదు

కాగా.. గత కొన్నేళ్లుగా దేశంలోని మావోయిస్టు విప్లవోద్యమ శిబిరాన్ని కకావికలం చేస్తున్నాయి. ఇప్పుడు ఆ శిబిరమే చీలిపోయిందన్న వాదన బలంగా వినిపించే ఘటన చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు మావోయిస్ట్ పార్టీని 2026 మార్చి నాటికి సమూలంగా నిర్మూలిస్తామని బహిరంగంగా ప్రకటిస్తోంది. ఆ దిశగానే నిర్మూలన చర్యలు తీవ్రతరం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ కేంద్ర కమిటీ కీలక నాయకుడు 'సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నట్లు' ప్రకటించడం విప్లవ శిబిరంలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. ఈ ప్రకటనపై మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి 'జగన్' తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అది పార్టీ నిర్ణయం కాదని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టం కలిగిస్తుందని ఒక ప్రత్యేక పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నాయకత్వంపై యుద్ధ దాడులు తీవ్రంగా కొనసాగుతున్న ఈ క్లిష్ట సమయంలో వచ్చిన ఈ తాజా ప్రకటన పార్టీలో అంతర్గత విబేధాలు, ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు చాలా ఏళ్ల నుంచి పథకాలు రచిస్తోంది. 'కగార' అనే పేరుతో భారీ స్థాయి యుద్ధ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల లక్ష్యం కేవలం క్యాడర్ మాత్రమే కాదు, నాయకత్వాన్ని, సహకరించే ప్రజలను కూడా నిర్మూలించడమేనని మావోయిస్టులు ఆరోపిస్తోంది.ఈ ఆపరేషన్ ఫలితంగా మావోయిస్టు పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. మే 21న జరిగిన దాడిలో ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ చనిపోయారు. అంతేకాకుండా, జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజరల్ రవి, మోడెం బాలకృష్ణ, పరేవశ సోరెన్ కూడా మృతి చెందారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ వంటివారు కూడా కన్నుమూ శారు. ఈ భయంకరమైన దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొంత మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, కింది స్థాయి కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితోనే సరెండర్ అయ్యారని ప్రస్తుతం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు జగన్. విప్లవ శిబిరంపై జరుగుతున్న యుద్ధ చర్యలను ఆపాలని దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, సంఘాలు, ప్రముఖులు విజ్ఞప్తులు చేశారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనూ 'కగార' యుద్ధ కాండను నిలుపుదల చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.2025 మార్చిలో కొంతమంది ప్రజాస్వా మిక మేధావులు 'పీస్ డైలాగ్ కమిటీ'గా ఏర్పడి, ప్రభుత్వానికి, మావో యిస్ట్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదన చేశారు. దీనికి జవాబుగా కేంద్ర కమిటీ స్పందిస్తూ కూంబింగ్‌లు, హత్యకాండను ఆపాలని, కొత్త క్యాంపుల నిర్మాణం నిలుపుదల చేసి శాంతియుత వాతావరణంలోనే చర్చలు జరపాలని స్పష్టంగా ప్రకటించింది. అని లేఖలో పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌లను పట్టిం చుకోకుండా, ఎటువంటి సడలింపులూ లేకుండా యుద్ధ చర్యలను కొనసాగిస్తూనే ఉంది. బీజేపీ నాయకులు అయితే, తాము మావో యిస్టులతో చర్చించేది లేదని, ఆయుధాలు విడిచిపెట్టి సరెండర్ కావాలని పదే పదే ప్రకటిస్తున్నారని జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఫాసిస్ట్ భావజాలంతో, రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగించి తీరుతామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తోందని ఆరోపించారు. ఈ ప్రతికూల వాతావరణంలోనే, కీలకమైన అంతర్గత సంక్షోభం తెరపైకి వచ్చింది. కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ సోను, సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ప్రకటిస్తూ, తమ అభిప్రాయాలను తెలుసుకోవడానికి నెల రోజులు సమయం ఇవ్వాలని కోరారు. సుదీర్ఘంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఇమెయిల్ అడ్రస్‌కు పంపాలని ఆయన కోరారు. ఇది సరైన పద్ధతి కాదని అని లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశా రు జగన్. ఒక సీనియర్ నాయకుడు, అదీ తీవ్ర దమనకాండ జరు గుతున్న సమయంలో, ఇంటర్నెట్ మాధ్యమంగా పార్టీ మౌలిక సిద్ధాం తమైన సాయుధ పోరాట విరమణ గురించి బహిరంగంగా ప్రకటించడం ఈ మొత్తం వ్యవహారంలో ప్రత్యేకతను సంతరించుకుంది. దీంతో పార్టీ శ్రేణులలో తలెత్తిన గందరగోళాన్ని తగ్గించడానికి జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా
## అభివృద్ధే నా లక్ష్యం : కడియం శ్రీహరి

**హైదరాబాద్:** ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నియమిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు, గదులు రద్దు చేశామని.. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్రహ్మో త్సవాల తొమ్మిది రోజులకు 1.16 లక్షల రూపాయల ప్రత్యేక దర్శన టిక్కె ట్లను భక్తులకు విక్రయించామని తెలిపారు. 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ పెట్టామన్నారు. 36 ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశామన్నారు. 20 హెల్ప్ డెస్క్‌లు, ఐదు భాషల్లో భక్తులకు సమాచార వ్యవస్థను కల్పించామని చెప్పా రు. గరుడ సేవ రోజున మాడవీధుల్లో రెండు లక్షల మందికి అన్నప్ర సాదాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక టీమ్‌గా ఉదయం నుంచి భక్తులకు అన్నప్రసాదాలు, బిస్కెట్లు, పాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం భక్తుల కు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. తిరుమలలో నాలుగు వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉందన్నారు. తిరుపతిలో ఐదు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని..

పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు ఉంటాయన్నారు. 28 రాష్ట్రాల నుంచి 290 కళాబృందాలతో బ్రహ్మోత్సవాల్లో కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు జాతీయ స్థాయిలో ఔట్‌లుక్ తీసుకొచ్చే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల కళాబృందాలకు అవకాశం కల్పించామన్నారు. గ్యాలరీల ద్వారా 2 లక్షల మంది భక్తులు గరుడ వాహన సేవను దర్శించుకుంటారన్నారు. తిరు మల నంబి, వసంత మండపం, మేదరమెట్ట, వరాహస్వామి కార్నర్‌లలో... ప్రతి కార్నర్‌లో గరుడ వాహనాన్ని 45 నిమిషాలు నిలబెడతామన్నారు. గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ప్రాంతాల్లో వేచి ఉన్న భక్తుల్లో సుమారు 40 వేల మందికి మాడవీధి మూలల్లో వాహనదర్శనం కల్పిస్తామన్నారు. ఫేక్ వార్తలు, ప్రచారాలు చేసేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రహ్మో త్సవాల దృష్ట్యా సోషల్ మీడియా వినియోగం పెంచామన్నారు. బ్రహ్మో త్సవాల సందర్భంగా టీటీటీ, విజిలెన్స్, పోలీస్ సంయుక్తంగా స్పెషల్ సోష ల్ మీడియా టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫేక్ న్యూస్‌లపై సోషల్ మీడియా టీమ్ స్పెషల్ ఫోకస్ పెడుతుందన్నారు. భక్తుల మనోభావాల దెబ్బతీసేలా టీటీడీపై అసత్య ప్రచారాలు చేసిన వారి పై చట్టపరంగా తీసు కుంటామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ హెచ్చరికలు జారీ చేశారు.

# అరచేతిలో వైకుంఠం చూపించి ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో

బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభు త్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోదీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

# ఆల్మట్టి ఎత్తు పెంచితే నోట్లో మన్నే

**హైదరాబాద్:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రి మండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు- ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు- జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటి-కైనా తెలుసుకోవాలని కేటీ-ఆర్ విజ్ఞప్తి చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీ-ఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ 2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టు-కుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీ-ఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు.

## సాంకేతిక సహకారంతోనే తెలుగు
# భాషాసాహిత్యాభివృద్ధి వేగవంతం
### హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు



**హైదరాబాద్, (నినాదం):**తెలుగు భాషలో సాంకేతిక వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా సాహిత్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం సులభతరం అవుతుందని, దీనికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విస్తృతంగా కృషి చేస్తున్నాయని హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సి.యస్.టి.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంగారెడ్డి గూడెం వారు నిర్వహించిన 'తెలుగు సాహిత్యం -సాంకేతికత' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు అంతర్జాతీయ సదస్సులో అంతర్జాలం ద్వారా పాల్గొన్న ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రధాన ప్రసంగాన్ని చేశారు. రెండు దశాబ్దాల క్రితం కంప్యూటర్, ఇంటర్నెట్లలో తెలుగు భాషా వినియోగం ఎంతో కష్టంగా ఉండేదనీ ప్రస్తుతం కంప్యూటర్ తెరపై తెలుగు కనిపించేలా నిపుణులు ఎంతో కృషి చేశారని, దీన్ని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోగలిగితే తెలుగు భాషా సాహిత్యాలలోని అనేక విషయాలను ప్రపంచానికి శక్తివంతంగా తెలియజేయవచ్చునని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవి ద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, డా. పి విజయ కుమార్ సదస్సుకి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. డా. పి విజయ కుమార్ మాట్లాడుతూ వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక విషయాలను పొందుపరచడానికి అనువైన భాష తెలుగు భాష అనీ, విభిన్న ధోరణులను తనలో విలీనం చేసుకొని విరాణ్మూర్తిగా వర్ధిల్లే భాష తెలుగు భాష అని పేర్కొన్నారు. సాంకేతికత అందిపుచ్చుకుంటే



తెలుగు భాష చిరంజీవిగా వర్ధిల్లుతుంది. తెలుగు భాషకు సాంకేతిక సొబగులు అద్దితేనే యువతకు భవిత కూడా దేదీప్యమానంగా విరాజిల్లుతుందని స్పష్టం చేశారు. హెచ్ సియు, తెలుగు శాఖకు చెందిన మరొక అసోసియేట్ ప్రొఫెసర్ డా. భాశెట్టి లత మాట్లాడుతూ సాంకేతికత మనుషులని దగ్గర చేసే వారధికావాలనీ, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 కోట్లకు పైగా తెలుగు వారున్నారనీ, అలాంటప్పుడు తెలుగు గ్లోబల్ కావాలి. కానీ సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోవలేఖ పోతున్నారని అన్నారు. ఈ సదస్సు కన్వీనర్, తెలుగు శాఖ అధ్యక్షులు డా.జి.వెంకటలాల్ మాట్లాడుతూ తెలుగు భాషను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలంటే సాంకేతికతను ఉపయోగించుకోవడానికి ప్రేరణగా ఈ సదస్సుకలిగించాలని భావించానని అన్నారు. ఈ సదస్సులో జర్మనీలోని హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయాకి చెందిన ఆచార్య తొట్టెంపూడి శ్రీగణేష్ కీలకోపన్యాసం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.యస్.ప్రసాద్ బాబు, ఆర్జేడీ డా.పి.వి. కృష్ణాజీ, మారిషస్ నుండి పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ సంజీవ నరసింహ అప్పుడు, మలేషియా నుండి కస్తూరి విజయం తెలుగు పబ్లిషర్, రచయిత పామిరెడ్డి సుధీర్ రెడ్డి, సింగపూర్ నుండి పద్మజానాయుడు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ఎన్వీ కృష్ణారావు, అక్కు తెలుగు శాఖ అధ్యక్షులు డా.టి.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డా.ఇళ్ళ రవి, ఐక్యూ ఏసి కన్వీనర్ డా.యం. మధు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.



# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# స్కూళ్ల సెలవుల్లో మార్పులు

ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

# వైసీపీకి బిగ్‌షాక్

నమ్మకం కూడా లేదని చెప్పారు. మండలి చైర్మన్ వెనుక ఉండి నడిపించేవారి వల్ల రాజీనామాలు ఆమోదించలేదని ఆరోపించారు. సొంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. తమ రాజీనామా ఆమోదించకుండా మండలి చైర్మన్ తమను ఇరకాటంలో పెట్టారని పేర్కొన్నారు. రాజీనామా చేసి ఏడాది అయ్యిందని.. అయినప్పటికీ తమ రాజీనామా ఆమోదించలేదని కర్రి పద్మశ్రీ చెప్పారు.

# తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయకట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు- ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసిన వెంటనే అధికారికంగా ప్రకటిస్తుంది. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలంగాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి' అని మంత్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్యంగా రైతు సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# శ్రీకాకుళంలో స్కూల్ దత్తత

నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడు మాదిరిగానే ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, దాతలు, పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. అందరం కలిసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను తీసుకొచ్చి రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలుపుదామన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి.. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో భేటీ అయ్యారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న మంత్రి లోకేశ్.. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా పూర్తి తోడ్పాటు- అందిస్తుందని చెప్పారు.

# టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్యే
## సీఎం చంద్రబాబు సమక్షంలో చేరే అవకాశం

**అమరావతి:**వైసీపీ ఎమ్మెల్యే ఒక్కొక్కరూ టీడీపీ గూటికి చేరుతున్నారు. ఈనేపథ్యంలోనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్.. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి సీఎం చంద్రబాబు నాయుడు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీతోపాటు అనుభవిస్తున్న పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వీరి ఎమ్మెల్సీ రాజీనామాలపై శాసనమండలి చైర్మన్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీని ఒకొక్కరుగా వీడుతున్నారు. ఆ జాబితాలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన విజయసాయిరెడ్డి సైతం ఉన్నారు.

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

# ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గొరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

## డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 11.03.2024 తేదీ నాటి విలీన పథకం ప్రకారం, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ 24.03.2025న జారీ చేసిన ఉత్తర్వులో తగువిధముగా నమోదు చేయబడింది, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడ్డాయి.

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేయడమైనది. సదరు డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందు వలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని సారాంశము దిగువ తెలుపబడినవి:

పై తెలిపిన దానికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు కాలమ్(డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి **60 రోజులలోగా ఎబిసిఎల్‌కు** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీతల ద్వారా **ఎబిసిఎల్‌కు** తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1. | ... ABWARST5000000789163 | 11.09.2025 & 03.09.2025; రావలసిన బకాయి మొత్తం 08.09.2025 నాటికి రూ. 61,89,573.43 | ... |
| 2. | ... ABFLHYDDSB0000105882 | 08.09.2025 & 03.09.2025; రావలసిన బకాయి మొత్తం 08.09.2025 నాటికి రూ. 32,56,271.80 | ... |
| 3. | ... ABHYDST5000000079872 | 11.09.2025 & 03.09.2025; రావలసిన బకాయి మొత్తం 08.09.2025 నాటికి రూ. 42,70,431/- | ... |
| 4. | ... ABHYDST5000000082560 | 11.09.2025 & 03.09.2025; రావలసిన బకాయి మొత్తం 08.09.2025 నాటికి రూ. 31,91,825/- | ... |
| 5. | ... | 04.09.2025 & 03.09.2025; 13.08.2025 నాటికి రూ. 20,16,185.76 | ... |

... ఎబిసిఎల్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని ఎబిసిఎల్ వినియోగించుకుంటుందని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం లేదు.

ప్రదేశం: వరంగల్/మేడ్చల్-మల్కాజ్‌గిరి/రంగారెడ్డి/హైదరాబాద్, హన్మకొండ, తెలంగాణ
తేది: 20.09.2025
సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్



HDB FINANCIAL SERVICES

# హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

## ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, దిగువ తెలిపిన రుణ ఖాతాలలోని కంపెనీ యొక్క బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1. సాయి దుర్గా ఎంటర్‌ప్రైజెస్, ఇం.నెం.27, 4వ ఫేజ్, ఐడిఎ జీడిమెట్ల, హైదరాబాద్ హైదరాబాద్-500055,తెలంగాణ మరియు ఇం.నెం.14-81, ప్లాట్ నెం.8, సర్వే నెం.12, గణేష్ నగర్, మీర్‌పేట్ గ్రామం, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, మీర్‌పేట్ జిపి హైదరాబాద్-500097 మరియు ఇం.నెం. 8-301/2, సర్వే నెం.19, ప్లాట్ నెం.90 & 91 గౌతమ్‌నగర్, ఫిరోజ్‌గూడ, బాలా నగర్, మేడ్చల్, హైదరాబాద్-500011, తెలంగాణ, 2. కందుకూరి దుర్గా రాణి, ఇం.నెం.2-179, డైనమిక్ కాలనీ, మీర్‌పేట్, సరూర్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500097, తెలంగాణ. 3. సుదర్శన్ కుమార్ కందుకూరి, ఇం.నెం:2-179, డైనమిక్ కాలనీ మీర్‌పేట్, సరూర్‌నగర్ రంగారెడ్డి, సరూర్‌నగర్, హైదరాబాద్-500097, తెలంగాణ.
రుణ ఖాతా నెం. 4805660,12838056, పూర్తి బకాయి మొత్తం: 11-06-2025 నాటికి రూ.2,11,22,904/- (రూపాయలు రెండు కోట్ల పదకొండు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల నాలుగు - పైసలు యాభై మూడు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ/ అనుషంగిక ఖర్చులు/వ్యయాలతో.
సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవైనా తాకట్టు రుణభారాల వివరాలు: - లేవు.
స్థిరాస్తి వివరాలు: సెక్యూరిటీల షెడ్యూల్ 1: పద్మారావు నగర్ వద్ద ఉన్న 488.27 చ.గ.లలోని 49 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1450 చ.అ.ల (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన మున్సిపల్ నెం. 6-1-339/4 గల "ఇంపీరియల్ రెసిడెన్స్"గా పిలువబడే భవనములోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎంసిహెచ్ నెం. 6-1-399/4/జి-1 గల ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. సరిహద్దులు: (ఉత్తరం- ఖాళీ ప్రదేశం) (దక్షిణం- ఖాళీ ప్రదేశం) ...

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేది & సమయం | | |
|---|---|---|---|---|---|
| రూ.4,22,53,600/- | రూ.42,25,360/- | రూ.1,00,000/- | 28/10/2025 ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు | | 27/10/2025 సా.6.00 గం.ల లోపు |

వివరణాత్మక-సాధారణ-ఇ-వేలం అమ్మకము నియమనిబంధనలు: ... https://www.bankeauctions.com ... ప్రదేశం: హైదరాబాద్, తేది: 19/09/2025
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్


# పేద కుటుంబానికి యువనేత మద్దుల అండ

## 50 కేజీల బియ్యం అందజేత



**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం) :** నిరుపేద కుటుంబానికి యువనేత మద్దుల ప్రశాంత్ పటేల్ తన వంతు సాయం చేసి అండగా నిలిచారు. వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామానికి చెందిన దాసారపు నరసయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్.. నరసయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. సమాజ సేవే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి కొరకు నిరంత రం పాటుపడే మద్దుల ప్రశాంత్ పేదల కు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం అభినందించదగ్గ విషయమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరపు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్, దోమకొండ రవి, లింగాల నారాయణరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ इंडिया Bank of India BOI

# రికవరీ -శాఖ

10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004,
ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద
## ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారుల చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి వారి ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు క్రింద తెలిపిన ఆస్తులను **"అక్కడ ఏమున్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏదైతే ఉన్నదో అది మొత్తం"** ప్రాతిపదికన విక్రయించనున్నారు. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

**అమ్మకం తేది & సమయం: 09.10.2025ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)**

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీలతో వ్యవహరించుట పూర్తిగా వారి యొక్క రిస్కు మరియు సొంత బాధ్యతలపై ఉంటుంది మరియు ఏదేని ఈ విషయంలో థర్డ్ పార్టీతో వారి నిర్వహించే చెల్లింపులకు, లావాదేవీలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే విచారించుకొని సంతృప్తి చెందవలెను.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు, రుణగ్రహీత/హామీదారులు/రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద) |
|---|---|
| 1. | ఫిల్మ్ నగర్ బ్రాంచ్: శ్రీ అవినాష్ పసుమర్తి, ఫ్లాట్ నెం. 102, 1వ అంతస్తు, ఆపిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్, జెఎన్‌టియు వెల్ఫేర్ సొసైటీ కాలనీ, ధామం ఇన్‌ఫ్రా ఎదురుగా, మియాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, పిన్: 500049. శ్రీమతి ప్రియాంక పసుమర్తి, ఫ్లాట్ నెం. 102, 1వ అంతస్తు, ఆపిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్, జెఎన్‌టియు వెల్ఫేర్ సొసైటీ కాలనీ, ధామం ఇన్‌ఫ్రా ఎదురుగా, మియాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, పిన్: 500049. బకాయి మొతం: రూ. 43,82,524.96 + 15.04.2024 నుండి సాలుకు @ 9.00% చొప్పున నెలసరి వాయిదాలపై వడ్డీ మరియు ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. ... PROPERTY ID: BKID000866000009. ... రిజర్వు ధర: రూ. 81,35,000.00, బయానా: రూ. 8,13,500.00, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,00,000.00 |
| 2. | ఫిల్మ్ నగర్ బ్రాంచ్: ... PROPERTY ID: BKID000866000011. ... రిజర్వు ధర: రూ. 89,73,000.00, బయానా: రూ. 8,97,300.00, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,00,000.00 |

**నియమ నిబంధనలు**

1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.com ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/x-login ...
3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration ... అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుట...
4) బిడ్డను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా ...
5) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనెందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/ లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) **ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైన వాటితో సహా వేలం కొనుగోలుదారులు టిడిఎస్‌ని భరించవలెను.**
**గమనిక:** గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 20.09.2025, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ఇండియా ఇంటర్నేషనల్ టైటిల్ గ్రహీత డాక్టర్ గంగి మల్లేష్



**కీసర, సెప్టెంబర్ 19, (నినాదం) :** కీసర మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ డాక్టర్ గంగి మల్లేష్ ప్రజలకు అందుబా టులో ఉండి చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజల మధ్యన నిరంత రముంటూ ప్రజల అవసరాలను తనకు తోచిన విధంగా సహకారం అందిస్తూ వారిని చైతన్య పరుస్తూ, ప్రజలకు ఆరోగ్య సమస్యలు గానీ, విద్య సమస్యలు గానీ, ఏవైనా సమస్య తన దృష్టికి వచ్చినచో తనకు సాధ్యమైనంత వరకు సహాయం అందిస్తున్న గొప్ప సామాజిక సేవకుడు, తన సొంత కారు అంబులెన్స్ అనుకొని తాను ప్రజలకు హాస్పిటలకు చేర్చి వైద్య సదుపాయాలు అందిస్తున్నటువంటి సామాజిక సేవకుడు, ప్రజలే తన ఊపిరి, ప్రజల అభివృద్ధి తన లక్ష్యంగా పనిచేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాల యంలో గ్లోబల్ ఫ్యూచర్, గ్లోబల్ సేవ ఫౌండేషన్, మోడ్ ఫౌండేషన్, ఇన్స్ట్రక్ట్ 2025 ఇంటర్నేషనల్ ఫిన్ టాలెంట్ అవార్డు కార్యక్రమంలో భాగంగా కీసర మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రాంపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ గంగి మల్లేష్ కు మిస్టర్ ఇండియా ఇంటర్నేషనల్ 2025 టైటిల్ అవార్డును డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, సినిమా యాక్టర్ రాగిణి, తెలంగాణ ఐకాన్ 2020 మిస్సెస్ యూనివర్సల్ 2022 మలబార్ గోల్డ్ మోడల్ డాక్టర్ సుజనా, సినిమా యాక్టర్ హీనా, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామదాసు తేజావత్ లు పలువురు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తుంటే అవార్డులు వస్తామని ప్రజాసేవయే తన లక్ష్యం అని భావించి ముందుకు సాగాలన్నారు. పిల్లలకు, పెద్దలకు ప్రజల అందరికి చేస్తున్న సేవలకు గుర్తిస్తూ ఇప్పటివరకు ఎన్నో అవార్డులు డాక్టర్ గంగి మల్లేష్ కు రావడం జరిగిందన్నారు. ఇంకా ఎన్నో అవార్డులు జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో అందుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ప్రజల కోసం, సమాజాభివృద్ధి కోసం, సమాజ శాంతి కోసం ప్రజా శ్రేయస్సు కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలు అధినేతలు పలువురు సామాజిక సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై ఎస్పీకి కాంగ్రెస్ నేతల పిర్యాదు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) :** గ్రూప్-1 అభ్యర్థులపై నిందలు మోపి వారి జీవితాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశంతో శుక్రవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 570 మంది గ్రూప్-1 అభ్యర్థులకు సంబంధిత అధికారులు రూ.3 నుంచి రూ.5 కోట్లకు అమ్ముకున్నారని నిరాదార ఆరోపణలు చేసి ర్యాంకులు సాధించిన అభ్యర్థుల జీవితాల్లో, కుటుంబాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.నిద్రాహారాలు మాని రేయింబవళ్లు కష్టపడి చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని వారన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎలాంటి దారుణాల కైనా ఒడిగట్టె ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో ప్రమాదకరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి, నాయకులు శరవంద, ఎల్ఐసి కృష్ణ యాదవ్, యాదగిరి, ఎస్ ఎల్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు


SHRIRAM Finance

# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

## డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను ...

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| (1) ... (2) ... (3) ... AMRPTF2309120004 | 07.11.2024; రావలసిన బకాయి మొత్తం రూ. 29,46,473/- | 28.08.2025; రూ. 20,00,000/- |

తేది: 28.08.2025, ప్రదేశం: ఘట్‌కేసర్ (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి (జిల్లా)
అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

## డిమాండ్ నోటీసు

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| (1) ... (2) ... (3) ... AMRPTF2302270002 | 08.07.2024; రావలసిన బకాయి మొత్తం రూ. 25,75,726/- | 28.08.2025; రూ. 20,00,000/- |

... అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 28.08.2025,
ప్రదేశం: అబ్దుల్లాపూర్‌మెట్ (మం॥), రంగారెడ్డి (జిల్లా)
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖన పోటీలు

**ఉత్సాహంగా పాల్గోన్న విద్యార్థిని, విద్యార్థులు**

**చిత్రలేఖన పోటీలలో మొదటి బహుమతి కె.వెన్నెల, మోడల్ స్కూల్ విద్యార్థిని**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 19 (నినాదం) :** హుస్నాబాద్ పట్టణం లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో భారత ప్రధాన మంత్రి .శ్రీ. నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షురాలు కాదాసు దీపిక,మహిళా మోర్చా నాయకురాలు లకావత్ శారద ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వ హించడం జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలోని 60 మంది విద్యార్థులు చిత్ర లేఖన పోటీల్లో పాల్గొ న్నారు. చిత్రలేఖనం పోటీలలో మొదటి బహుమతి -కె.వెన్నెల, 10వ తరగతి,టీఎస్ మోడల్ స్కూల్, రెండోవ బహుమతి - బి. రిషికా, 9వ తరగతి, సెయింట్ జోసెఫ్ స్కూల్,మూడోవ బహుమతి- జీ. నేత్ర, 9 వ తరగతి , టీ.ఎస్. మైనారిటీ స్కూల్, కన్సోలేషన్ బహుమతులు పెన్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి గౌ.శ్రీ. నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులలోపల దేశ భక్తిని, పోటీతత్వం, దేశం పట్ల అవగాహన పెంపొందించడానికి ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించమని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ ను విశ్వ గురువుగా నిలిపేందుకు నరేంద్ర మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. దేశంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ ద్వారా "ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి విద్యాలక్ష్మి అనే పథకం, భారతదేశంలోని ఏ యువత నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించకుండా ఆర్థిక పరిమితులు నిరోధించకుండా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పిఎం శ్రీ. పథకం ద్వారా పాఠ శాలలో మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ ల్యాబ్స్, అనేక రకాల సదుపా యాలతో పాఠశాలల అభివృద్ధి చేస్తున్నామని, అనేక సంక్షేమ పథకాలు ద్వారా విద్యార్థుల భవిష్యత్తు కోసం నరేంద్ర మోదీ పని చేస్తున్నారని తెలిపారు. దేశం వికసిత్ భారత్ గా అభివృద్ధి చెందడం కోసం మోదీ గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్య క్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు బొప్పిశెట్టి సాయిరామ్,వడ్డెపల్లి లక్ష్మయ్య,అకోజు అరుణ్ కుమార్,శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, పోలోజు రవీందర్, నాయకులు ఇల్లెందుల తిరుపతి, పోగుల శేఖర్, మహిళా నాయకురాలు రేణుకా, శివాణి, లక్ష్మి, అరుణా, కావ్య, సంధ్య, రమ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులు వెంటనే పూర్తిచేయాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్19: (నినాదం):** ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రి సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం ఎస్.ఐ.ఆర్ పూర్తి చేయాలి

### రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై కలెక్టర్లతో వీడియో కన్ఫరెన్స్ ద్వారా సమీక్ష






**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్19:(నినాదం):** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఓటరు జాబితాతో పోల్చాలని సూచించారు. ఈ రెండు జాబితాలలో కామన్‌గా ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టులు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధిత డెస్క్ వర్క్‌ను సెప్టెంబర్ 24లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఎస్.ఐ.ఆర్. డెస్క్ వర్క్ వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, డి.టి. తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంబులెన్సుకు సుస్తి.. పేషంట్ల కుస్తీ

### పసుమర్తి ఫిర్యాదుకు కలెక్టర్ స్పందన



**పాలేరు, సెప్టెంబర్. 19 (నినాదం):** నేలకొండపల్లి ఆసుపత్రిని వెంటాడుతున్న అంబులెన్సు ఇబ్బందులు మోరాయిస్తు తరచు రిపైర్లకు గురికావటం హైదరాబాద్‌కు తీసుకెళ్లి బాగుచేపించటం జరుగుతుంది. ఆ సమయం లో నేలకొండపల్లి కీ వచ్చే పేషెంట్ల కు,ఖమ్మం తీసుకెళ్ళే పేసెంట్‌లకు ఇబ్బంది పడుతున్నారు, ఓకేసారి అవసరం రావటం కూసుమంచి,ముదిగొండ ఖమ్మం రూరల్ నుండీ అంబులెన్సు లు రావాలి అక్కడ బిజీ గా ఉంటే ఇంకా కష్టం ఈ పరిస్థితి గమనించి ప్రైవిట్ అంబులెన్సు కుడా నేలకొండపల్లిలో అందుబాటులోకీ వచ్చాయి. మంత్రి స్పందించి నూతన అంబులెన్సు ను ఏర్పాటు చేయాలి అని మండల. ప్రజలు కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పిర్యాదు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనివాస్ స్పందించిన కలెక్టర్ అంబులెన్సు సమస్యను పరిష్కారం చేయాలని అధికారులుకు అదేశం. ఈ రోజు సాయంత్రం కు అంబులెన్సు అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు,హాస్పిటల్‌లో ఉన్న సమస్యలపై కూడా అధికారులు దృష్టిపెట్టారు. ప్రహరీ గోడ నిర్మాణం,నీరు నిల్వ, ఉండకుండా ఎటువంటి సమస్య లు లేకుండా ప్రక్షాళన మొదలుపెట్టారు.

# ఆరోగ్యశ్రీ ఆస్పత్రులలో ఆడిట్ ప్రారంభం

### 26 నెట్‌వర్క్ ఆసుపత్రులపై సమగ్ర తనిఖీకి 4 బృందాలు ఏర్పాటు

### సమీక్షలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్19 :(నినాదం):** జిల్లాలోని 26 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులపై సమగ్ర ఆడిట్ ప్రారంభమైంది. ఈ నెల 26వ తేదీ లోపు అన్ని ఆసుపత్రులను తనిఖీ చేసి సమగ్ర రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల పనితీరుపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఆసుపత్రులు ఎటువంటి లోపాలు లేకుండా ఉండాలని, ఆ దిశగా కఠిన తనిఖీలు జరుగనున్నాయని ఆమె స్పష్టం చేశారు. డిసిపిఓ, డివైఎస్ఓ, డీడబ్ల్యుఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు చెందిన ప్రోగ్రాం అధికారులు, సీనియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని వివరించారు. ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా పరిశీలించాల్సిన పత్రాలు, సదుపాయాలను కూడా వివరించారు. భవన ప్లాన్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ట్రేడ్ లైసెన్స్, ఫైర్ ఎన్ఓసీ, బ్లడ్ బ్యాంక్ లైసెన్స్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికేట్,బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్,ఫార్మసీ లైసెన్స్ అంబులెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పిసిపిఎన్‌డిటి యాక్ట్ రిజిస్ట్రేషన్, అదనంగా ఆసుపత్రిలో ఉన్న ఇన్‌ఫ్రా, పరికరాలు, సిబ్బంది లభ్యత, రాత్రిపూట వైద్యుల అందుబాటు, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. స్పెషాలిటీ కోడ్ ప్రకారం అవసరమైన పరికరాలు ఉన్నాయో లేదో ఖచ్చితంగా తనిఖీ చేయాలని చెప్పారు. లోపాలను తప్పనిసరిగా నమోదు చేయాలి, ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ సందర్భంగా గుర్తించే మేజర్, మైనర్ లోపాలను స్పష్టంగా రిపోర్ట్‌లో నమోదు చేయాలని, వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల పనితీరుపై ఎలాంటి సందేహం లేకుండా పారదర్శకంగా ఆడిట్ జరగాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డీడబ్ల్యుఓ కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందనతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

## ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

### ఆదివాసీ బచావో లంబాడ హటావో అనే నినాదాలతో దద్దరిల్లిన గుండాల

### లంబాడ బంజారా సుగాలీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్





**గుండాల, సెప్టెంబర్ 19 (నినాదం):** ఆదివాసి జండా ఊపి భారీ బైకు ర్యాలీ అరేం వారి ఇలా వేల్పుల శ్రీ పగిడిద్ద రాజు గద్దెల ప్రాగానం వేపలగడ్డ నుండి మొదలై అన్ని గూడాలను కలుపుకొని మటన్ లంక జీసీసీ పెట్రోల్ బాంక్ గుండాల తండా మీదుగా ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలి, ఆదివాసి బచావో లంబాడ అటావో, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలతో గుండాల మండల కేంద్రంలోకి చేరుకొని గుండాల మండల సీనియర్ అసిస్టెంట్ కబ్బాకుల రవి కి వినతిపత్రం అందజేసి అనంతరం గుండాల అంగడి ప్రాగాణంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు ఆదివాసి జె ఏ సి కమిటీ గుండాల మండల కన్వీనర్ పూనెం రమణ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, ఆదివాసి 9 తెగల సమన్వయకర్త రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ రాష్ట్ర చైర్మన్ చుంచ రామకృష్ణ ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర పాల్గొని మాట్లాడుతూ, లంబాడాల దగ్గర ఇటువంటి ఆధారాలు లేకున్నా దొడ్డి దారిన వచ్చి ఎస్టి ఫలాలను కాజేస్తున్నారని, 1950- ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నందు సుగాలిలు లు ప్రకాశం గుంటూరు జిల్లాల్లో మాత్రమే ఉండేవారు. లంబాడలు లేరు. 1956-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సుగాలీ లు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు డీనోట్ పై ట్రైబల్స్ గా మాత్రమే పేర్కొన్నారు. ఎస్టి హోదా లేదు. 1976-భారత పార్లమెంట్ అమెండ్మెంట్ యాక్ట్ -108 నందు భారతదేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు లోక్ సభ ఎస్సీ ఎస్టి సీట్లను పెంచుట కొరకు చర్చ జరిగింది. ఏదైనా కులం ఒక ప్రాంతంలో ఉండి వేరొక ప్రాంతంలో అదే కులంలో లేక పోతే ఆ కులాలకు"%ఖతీము =వర్‌తీఅష్టిఅశీఅం%" ను తొలగించుట జరిగినది. ఇది యావత్ భారతదేశం మొత్తం మీద. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు లంబాడాల ను కలుపుటకు నోటిఫికేషన్ లేదు, ప్రజా అభిప్రాయ సేకరణ లేదు, లోక్ సభ మరియు రాజ్యసభ నందు చేర్చాలేదు కమిషన్ రిపోర్టు లేదు. కానీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జివో:149 ద్వారా కలిపినట్లు చూపిస్తుంది. ఇది ఎలా సాధ్యం అని మండిపడ్డారు 2003 లో సుగాలి ,బంజారా, లంబాడాలను కలిపినట్లుగా మరల చూపించి ఉన్నారు. -లంబాడాలను 1976 లోనే కలిపినట్లయితే మరల కలపవలసిన అవసరం ఏం వచ్చింది అని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి జేఏసీ రాష్ట్ర సెక్రటరీ కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనప విష్ణు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు బట్ట కనకరాజ్ తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సనప కోటేశ్వరరావు ఆధార్ సొసైటీ రాష్ట్ర సెక్రటరీ కుర్సం సీతారాములు, సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వసంత్ మండల నాయకులు కల్తీ లక్ష్మణ్ సందీప్ పెండకట్ల నాగరాజ్ అరేం అప్పయ్య సనప నరేష్ మోకాళ్ళ వీరస్వామి జబ్బ సుదర్శన్ గోగ్గెలా సుధాకర్ తెల్లం కిరణ్ ప్రజాపంథా నాయకులు పూనెం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్

### విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్

### విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉప అధ్యక్షుడు షేక్ బసురుద్దీన్






**పాలేరు, సెప్టెంబర్.19 (నినాదం):** నేలకొండపల్లి: ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ 18వ మహాసభలు నేలకొండపల్లి కేంద్రంగా గాదె వరుణ్ కుమార్,హరీష్,నికిత అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ,1970 డిసెంబర్ 30 కేరళ తిరువనంతపురం లో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు సాగిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తుంది,అధ్యయనం పోరాటం లక్ష్యంతో విద్యార్థులందరూ ముందుకు పయనించాలని అధ్యయనం అంటే పుస్తకాల చదువులే కాదని ప్రతి సమస్యను అధ్యయనం చేయాలని ప్రతి సమస్యను దాని మూలాలతో సహా పరిష్కారానికి పోరాడాలని, శ్రీశ్రీ చెప్పినట్టు కొంతమంది యువకులు పావన నవజీవన బృందావన నిర్మాతలు అనే విధంగా విద్యార్థులు అందరూ కూడా మంచి నడవడికతో,ఉద్యమ స్ఫూర్తితో,సమస్యలను ప్రతిఘటిస్తూ,ముందుకు సాగాలని,జీవితాన్ని ప్రేమిస్తాం,మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలే పూస్తాం,నిప్పు రవ్వల మీద నిద్రిస్తాం,ఉరికాంబాన్ని ఎగతాళి చేస్తాం అని ఉరికంబాని సైతం చిరునవ్వుతో ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో నడవాలని,నా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని అమరుడైన అస్సాం పులిబిడ్డ నిరంజన్ తాలుకాదారు ఆశయాల దిశగా పయనించాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఎర్రని బీహార్ ముద్దుబిడ్డ అవినాష్ చౌహాన్ ఆశయాలు దిశగా ముందుకు సాగాలని వారు తెలియజేశారు,విద్యార్థులు సోషల్ మీడియాలో చూసే రిల్ హీరోలని కాదు, పుచ్చలపల్లి సుందరయ్య, సీతారామయ్య చూరి భగత్ సింగ్,వంటి రియల్ హీరోలని చూసి ఇన్స్పైర్ కావాలని ముందుకు సాగాలని తెలియజేశారు, విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నటువంటి నూతన విద్యా విధానం 20 20 రద్దు చేయాలని,పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని లేదంటే స్థానిక ఎలక్షన్లో విద్యార్థుల చేతుల్లో ఎదురు తప్పదని వాళ్ళు హెచ్చరించారు వెంటనే హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది నెలలకు సంబంధించినటువంటి మెస్ బిల్లులు కాస్మోటిక్స్ ను వెంటనే విడుదల చేయాలని వారు తెలియజేశారు,నిరంతరం సమస్యల ఊబిలో చిక్కుకుపోయిన హాస్టల్ విద్యార్థులకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి తరగతికి ఉపాధ్యాయులను నిర్మించాలని,ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలు తొత్తులుగా మారకుండా ప్రభుత్వ విద్యారంగా కళాశాలలో పాఠశాలలపై దృష్టి సారించాలని నానాటికి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వ బడులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం దేనిని వాళ్ళు తెలియజెప్పారు వెంటనే ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలని విద్యాశాఖ మంత్రి నియమించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు కొమ్ము శ్రీను, బోనకల్ మండల నాయకుడు మర్రి సాయికుమార్,గోపి,రాము ప్రవీణ్,మనీషా, సరిత మధు,రవి,అఖిల్, శివ, విజయేంద్ర ప్రసాద్, గోపి,నిఖిల్, తిరుమలా యపాలెం, నేలకొండపల్లి,కూసుమంచి ఖమ్మం రూలర్ మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 22న జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**గుండాల, సెప్టెంబర్ 19 (నినాదం):** శుక్రవారం గుండాల కేబిజీవీ హాస్టల్ లో కే జీ బీ వీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో ఛలో ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమం కరపత్రాలను కేజీబీవీ వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల కేబిజీవీ నాన్ టీచింగ్ %డ% వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల. రమేష్ టి యూ సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు రూ 26వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీయూసిఐ మండల నాయకులు,శాంతయ్య, మంగయ్య, కేజీబీవీ నాయకులు మరియు సిబ్బంది,సునీత,భారతి, రజిత, కవిత,లక్ష్మీ, ఉష, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్



**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం):** జమ్మికుంట పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ అధ్యక్షతన కళాశాల ఆవరణలో శుక్రవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లు, జమ్మికుంట పట్టణ మున్సిపాలిటి సిబ్బంది కళాశాల ఆవరణంలోని పిచ్చిమొక్కలను, వ్యర్థ పదార్థాలను తొలగించారు. పరిసరాలను శుభ్ర పరిచినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు సామాజిక సేవ ను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్, డాక్టర్ . ఓదేలు కుమార్, అకడమిక్ కో - ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం స్టాప్ సెక్రటరీ డాక్టర్ గణేష్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డా, మాధవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మమత,, డా. రవిప్రకాష్. డాక్టర్ సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, శివకృష్ణ, రవీందర్, ప్రశాంత్ , అరుణ్ కుమార్ , సాయి విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు .

# నైతిక విలువలతోనే వ్యక్తిత్వ వికాసం...

### ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం):** నైతిక విలువలతోనే వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్ మంత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోని మంచి ప్రయోజకులు కావలన్నారు. దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమాజాభివృద్ధికి పాటు పడాలన్నారు. అలాగే రిటైర్డు అధ్యాపకులు సి మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయి కి ఎదుగాలన్నారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. మల్లికార్జున్ లను కళాశాల అధ్యాప కులు శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్, డాక్టర్ . ఓదేలు కుమార్, అకడమిక్ కో - ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం స్టాప్ సెక్రటరీ డాక్టర్ గణేష్ , ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డా, మాధవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మమత,, డా. రవిప్రకాష్. డాక్టర్ సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, శివకృష్ణ, రవీందర్, ప్రశాంత్ , అరుణ్ కుమార్ , సాయి విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గోన్నారు.

# కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయండి

### ఏఎస్ఓ కళ్యాణ్‌కు వినతిపత్రం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్130 డివిజన్ సుభాష్ నగర్ లో కొత్త రేషన్ కార్డులు, పెండింగ్ రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేసి ప్రజలకు అందించాలని బాలానగర్ ఏ ఎస్ ఓ కళ్యాన్ను కలిసి స్థానిక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి డివిజన్లో రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు పడుతున్న బాధలు తెలుసుకొని శు క్రవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి సహకారంతో బాలానగర్ ఏ ఎస్ ఓ కళ్యాణ్ ను కలిసి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. సుభాష్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇస్తున్న కొత్త రేషన్ కార్డుల విషయం గురించి చర్చించారు. సుభాష్ నగర్ డివిజన్లో పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక పేదలు చాలా ఇబ్బంది పడుతున్నారని డివిజన్లో పేదలందరికీ రేషన్ కార్డులు ఎటువంటి అవకతవకలు లేకుండా మంజూరు చేయాలని ఏ ఎస్ ఓ ను కోరారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరిన విషయానికి బాలానగర్ ఏఎస్ఓ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి డివిజన్ లోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా రేషన్ కార్డ్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ డివిజన్ కోశాధికారి విజయ్ భాస్కర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురువారెడ్డి, గోపాల్ ముదిరాజ్, రాజు చారి, సత్తిరెడ్డి, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

సంయుక్త: IV స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

తేదీ: 19.09.2025 ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

Omkara Assets Reconstruction Pvt. Ltd.

తేది : 20.09.2025 సం/- అధీకృత అధికారి, ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రదేశం: హైదరాబాద్ (Omkara PS 09/2023-24 ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)

Unity Small Finance Bank Limited
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రజ్ (ఈ), ముంబయి-400098.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడండి

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనది రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటిలావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావలసిన బకాయి మొత్తం |
|---|---|
| 1. రాజేష్ ట్రేడింగ్ కంపెనీ, 2. బంగడ్ వనిత, 3. రాజేష్ బంగడ్, రుణ ఖాతా నెంబు. USFBHYDLOAN000005013854, స్వాధీనత రకము & తేది: లాంఛనప్రాయ స్వాధీనత & తేది: 15.09.2025 | డిమాండ్ నోటీసు తేది: 09.06.2025, తేది: 06.06.2025 నాటికి మొత్తం రూ. 1,00,84,193.46 (రూపాయలు ఒక కోటి ఎనభై నాలుగు వేల నూట తొంభై మూడు మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి గ్రా॥ వద్ద "లాల్ బహదూర్ నగర్ కాలనీ", సర్వే నెంబు. 160, 162, 163/1, 164 & 165/1 లలో 150 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 189/ఏలోని ఇంటి నెం. 8-1-206/189/ఏ యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం. 189/ఏలోని పోర్షన్, పడమర: ప్లాట్ నెం. 20/బి, ఉత్తరం: ప్లాట్ నెం. 189/ఏలోని పోర్షన్, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు. | |
| 1. తనిష్క్ ఎంటర్‌ప్రైజెస్, 2. రాజేష్ బంగడ్, 3. బంగడ్ వనిత, రుణ ఖాతా నెంబు. USFBHYDLOAN000005013845, స్వాధీనత రకము & తేది: లాంఛనప్రాయ స్వాధీనత & తేది: 15.09.2025 | డిమాండ్ నోటీసు తేది: 09.06.2025, తేది: 06.06.2025 నాటికి మొత్తం రూ. 98,85,008.76 (రూపాయలు తొంభై ఎనిమిది లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |

తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మం॥, గంగాపూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 130.88 చ॥గ॥లు లేదా 109.43 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 722.50 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 442.00 చ॥అ॥లు (ఆర్‌సిసి) గల ఇంటి నెం. 9-75 (అసెస్‌మెంట్ నెం. 1039) యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 20'-0" అడుగుల రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ ప్లాటు, ఉత్తరం: కె శ్రీనివాసు ఇల్లు, దక్షిణం: 15'-0" అడుగుల రోడ్డు.

తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: ఎస్ఆర్ఓ మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మం॥, గంగారం రెవెన్యూ గ్రా॥ & గ్రామ పంచాయతీ, గంగారం తాండ గ్రా॥ వద్ద 90.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఎసిసి రూఫింగ్‌లోని 450.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 4-69ఎఫ్/భాగము (పిటిఐఎన్ నెం. 327777200107) యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: శంకర్ ఇల్లు, దక్షిణం: సుశీల & శంకర్ ఇల్లు.

తేది: 20.09.2025, ప్రదేశం: తెలంగాణ, సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# ముల్కనూర్ సొసైటీ 69వ వార్షిక మహాసభ

**సభ్యులకు 3.78 కోట్ల బోనస్**

**సహకార సంఘం బలోపేతానికి మరింత కృషి**

**ముల్కనూరు సహకార సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**






**భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని మరింత బలోపేతం చేసి, రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సంఘం అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముల్కనూరు జిన్నింగ్ మిల్లు ఆవరణలో సంఘం 69వ వార్షిక మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు 3.78 కోట్ల రూపాయల బోనస్ ను రాబోయే దసరా పండుగ సందర్భంగా పంపిణీ చేస్తామని తెలిపారు. సన్న రకాలు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.240, పత్తి రైతులకు క్వింటాల్‌కు రూ.300, పెద్ద రకాలు పండించిన వారికి రూ.100 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ ఏడాది చేసిన వ్యాపారాల్లో సంఘానికి రూ.7.18 కోట్ల నికర లాభం వచ్చిందని వెల్లడించారు. అలాగే రైతుల సంక్షేమం కోసం సంఘం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పంట మాఫీ పథకంలో మరణించిన 208 మంది సభ్యుల కుటుంబాలకు రూ.1.23 కోట్లు సహాయం అందించామని, దహన సంస్కారాల కోసం రూ.73 లక్షలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం రూ.20 లక్షలు, వృద్ధాప్య పింఛన్‌లకు రూ.71 లక్షలు కేటాయించామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా ఎరువుల సరఫరా సకాలంలో జరిపామని ప్రవీణ్ రెడ్డి గుర్తు చేశారు. సభ ప్రారంభానికి ముందు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత విశ్వనాథరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లోన్ మేనేజర్ రాజమౌళి 69వ వార్షిక నివేదిక ను సభలో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జీఎం మారుపాటి రామ్ రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్, డైరెక్టర్లు వసంత రవీందర్ రెడ్డి, రాములు, ఉపాధ్యక్షులు వీరయ్య, మూగయ్య, కనకమ్మ, కుమారస్వామి, శ్రీనివాస్, వీరారెడ్డి, మహేందర్, శ్రీనివాస్ బాషా, బుచ్చయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మహిళ సాదికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ పాలనలో ప్రతి మహిళా ఒక శక్తివంతమైన మహిళగా ఎదగాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశువికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మహిళా ట్రైనింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దాన సరి అనసూయ సీతక్క, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండి చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న ఐటి కంపెనీల సిఎస్ఆర్ నిధులను మహిళా శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణానికి అప్పగిస్తామని తెలియచేసారు. లైట్ హౌస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ట్రైనింగ్ సెంటర్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆత్మ విశ్వాసం పెంపొందించేలా మోటారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టడం ఒక శుభపరిణామమని, మహిళ సాధికారికతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం ఎం ఓ డబ్ల్యూ ఓ సంస్థ ఆధ్వర్యంలో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల గ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

**ప్రతి మహిళ మహారాణి కావాలి : మంత్రి సీతక్క**

ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థిక స్వావలంబన అవసరమని, చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళలకు స్వేచ్ఛ, గౌరవం లభిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కుటుంబాభివృద్ధి, పిల్లలకు మంచి విద్య అందించాలంటే మహిళలు ఆర్థికంగా బలపడాలని సూచించారు. కూకట్పల్లి మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, మహిళలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తయ్యాక వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉచిత శిక్షణ సౌకర్యాలు అందిస్తున్నందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహార వారోత్సవాలు



**మల్లాపూర్, సెప్టెంబర్ 19 (నినాదం) :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తీ సుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాహిని, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు. అనంతరం పౌష్టికాహారం పంపిణీ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా విద్యాధికారి రాము**



**మల్లాపూర్, సెప్టెంబర్ 19 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధన తో పాటు భోజనం అందించాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని కొత్త దామరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజయ్య, గంగాధర్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీని మరింత బలోపేతం చేస్తాం

**బీసీవై పార్టీ రాష్ట్ర నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్**



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీసీవై పార్టీ కార్యాలయంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నంగునూర్ మాజీ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ మాజీ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి శ్యామ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు యకులు, కార్యకర్తలు బీసీవై పార్టీ రాష్ట్ర నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ సమక్షంలో బీసీవై పార్టీలు చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గాదగోని చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ దసరా తర్వాత బీసీవై పార్టీని మరింత బలోపేతం చేస్తాం అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బహుజన పార్టీలకే వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా సమస్యలపై పోరాడుతాం చేస్తామన్నారు. బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ నాయకత్వంలో పనిచేస్తూ పార్టీని మరింత బలోపితం చేస్తామన్నారు. సిద్దిపేట కలెక్టర్ ను బదిలీ చేయించేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీపై పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీపై రాహుల్‌గాంధీకి తోడుగా సంతకాల సేకరణ

**రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజని**



**పాలేరు. సెప్టెంబర్19 (నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలోని 262 బూత్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్,కో.ఇంచార్జ్ లు భవ్య కే.ఆర్.రోషి కుశాల్ జైస్వాల్ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని అధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్ళి ఓట్ చోరీ ప్రజలకు వివరించి, సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు,మర్రి శివ,కోడి రెక్కల వినోద్,దేశ బోయిన రామకృష్ణ, సొందు,కాసాని సతీష్,సమ్మెటి గాయత్రి,పిట్టల సాయి,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

# అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయిస్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను

ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సీఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

## ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

**ముంబై,సెప్టెంబర్19(నినాదం):** ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మ రింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు




సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్‌గుర్తుచేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు.2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

**ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు**
**ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(నినాదం):** ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులుపెరుగుతన్నా రైతుల ఆర్థికవ్యవస్థ మాత్రం బాగుపడడంలేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సినతరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతామళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదనిఅన్నారు. ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు.

# దేశంలో నీటియాజామన్య లోపం
# ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

న్యూఢిల్లీ:వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలం బిం చడం లేదు. దేశవ్యాప్తంగా కురు స్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు.వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమ లు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధరాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు,



గ్రా మాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరు గుతున్న జనాభాను దృష్టిలో పెట్టు కుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదు పు చేయడం అలవాటు చేసుకో వాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వ ర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తు న్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీ య జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి.

అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీ తంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నా యి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

## నెగెటివ్ ఎనర్జీని
# వదిలించుకోవాలి!

(ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,సెప్టెంబర్19(నినాదం):**మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి.లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారో గ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జి దూరం చెయ్యాలి.

## ప్రపంచ ప్రజల్ని ఏకం చేసే
# ఓ విశ్వ భాష నాట్యకళ

**(20 సెప్టెంబర్ “జాతీయ నాట్య దినోత్సవం” సందర్భంగా)**

నాట్యం ఓ విశ్వ భాష. ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నాట్యాన్ని మెచ్చని నరులుండరు. నాట్యం చేయడానికి వేదికను ఎక్కడం లేదా నాట్యాన్ని వీక్షించడానికి కళాభిమానిగా ప్రేక్షకుల్లో ఉంటూ కళను ఆస్వదించడం తరుచుగా చేస్తున్నాం. ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను, అమితానందాన్ని అందిస్తున్నది నాట్య కళ. వివిధ ప్రాంతాల, దేశాల ప్రజలు వేరు వేరు నాట్య రూపాలను ప్రోత్సహిస్తున్నారు లేదా ప్రచారం చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. నాట్య కళ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని 2010లో అమెరికాలో ప్రారంభమై ప్రతి ఏట సెప్టెంబర్ మాసంలోని మూడవ శనివారం, అనగా 20 సెప్టెంబర్ 2025 రోజున విశ్వవ్యాప్తంగా “జాతీయ నాట్య దినోత్సవం” లేదా “నేషనల్ డాన్స్ డే”ను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 29 ఏప్రిల్ రోజున యునెస్కో ప్రతిపాదించిన “అంతర్జాతీయ నాట్య దినం” కూడా పాటిస్తున్న విషయం మనకు తెలుసు.

**నాట్యకళకు 9,000 ఏండ్ల చరిత్ర:**

స్వయం ప్రకటనకు నిలువెత్తు నిదర్శనం నాట్యం మాత్రమే. దాదాపు 9,000 ఏండ్ల క్రితమే ప్రారంభమైన నృత్య కళ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజల వన్నులు పొందుతున్నది. సాంస్కృతిక సరిహద్దులు చెరుపుతూ విశ్వవ్యాప్తం కావడం, వైవిధ్యభరితమైన మానవాళిని ఒకే వేదికపైకి తీసుకురావడం, కళాభిమానులకు మానసిక ప్రశాంతతను చేకూర్చడం లాంటి పలు ప్రయో జనాలు కలిగిన నాట్యకళ ఆనందాలు పంచుతూ దేహం, మనసు, హృదయం, ఆత్మలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నాట్యం ద్వారా వ్యక్తిగత అభినయం,శరీర భాగాల సమన్వయం, భావోద్వేగాలను ఆకర్షణీయంగా వ్యక్తీకరించడం,మానసిక ఒత్తిడిని తగ్గించడం జరుగుతుంది. నాట్యం చేయడం వల్ల మానసిక వికాసంతో పాటు కండరాలు బలపడడం, శరీర బరువు నియంత్రణ,శరీర కదలికలు, ఎముకల పటుత్వం, శరీర సమతుల్యత పెరగడం, హృదయనాళ ఆరోగ్యం, సామాజిక గుర్తింపు, మానసిక సంతోషం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి.

**భారతంలో వైవిధ్యభరిత నాట్యకళ:**

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణను పొందాయి. భారత సంగీత అకాడమీ గుర్తించిన ఎనిమిది శాస్త్రీయ నృత్య కళల్లో భరతనాట్యం, కూచిపూడి, కథకుల, కథక్, ఒడిసి, మోహినీయాట్టం, మణిపురి, సత్రియాలు వస్తాయి. భారత దేశవ్యా ప్తంగా 29 జానపద నాట్య కళారూపాలను గుర్తించినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రచారం పొందిన జానపద నాట్యాల్లో విలాసిని, భామాకలాపం, వీర నాట్యం, డప్పు, తప్పెటగుళ్లు, లంబాడి, ధింసా, కోలాటం, పేరిణి, బుర్ర కథ, గుస్సాడి, చిందుల బాగోతం, బుట్ట బొమ్మలు, బోనాలు లాంటివి ఉన్నాయి.

డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవను చూపాలి. నాట్యకళను యువ తలో ప్రోత్సహించాలి. నాట్య కళాకారులను తగు రీతిలో గుర్తించడం, చిన్నారులకు నాట్య శిక్షణ ఇప్పించడం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయడం, నాట్య శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించడం, నాట్య కళ పట్ల సమాజంలో చిన్న చూపును రూపుమాపడం లాంటి చర్యలు సత్వరమే తీసుకొని మన నాట్యకళా వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలి. నాట్య కళ ఆయా దేశాల లేదా ప్రాంతాల సాంస్కృతిక వారసత్వాలను ప్రపంచానికి చాటుతుంది. నేడే మన పిల్లలు, బంధువులు, స్నేహితులను డ్యాన్స్ తరగతుల్లో చేర్పిద్దాం. మనం నాట్యం నేర్చుకోలేక పోయినా, నాట్య కళను మాత్రం ప్రోత్సహిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ప్రకృతి పర్యావరణంపై మానవుని ప్రభావం

## భారత్‌లో అకాల వర్షాలు

భూమి మీద ఉన్న సమస్త జీవ కోటికి ఆధారం పర్యావరణం. మానవ మనుగడ పెరుగుదల అభివృద్ధితోపాటు తక్కిన సమస్త మానవ కార్యకలాపాలను పర్యావరణం నిర్దేశిస్తుంది. ఒక ప్రాంత భౌతిక వాతావరణం ఆ ప్రాంత మానవ జీవితాలను ప్రముఖంగా ప్రభావితం చేస్తుంది. మానవుడు తన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో తన భౌతిక పరసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. మానవుడు వైజ్ఞానికంగా సాంకేతిక పరంగా అభివృద్ధి చెందే కొద్దీ పర్యావరణం పై అతని ముద్ర పరిధి శక్తి కూడా పెరుగుతూ వచ్చింది. కాలక్రమంలో పర్యావరణం పై మానవ ప్రభావం ఎంత ఎక్కువగా పడిందంటే అది ప్రకృతి స్వయం పున స్థాపన శక్తిని కూడా అధిగమించి భూమిపై ఆవరణ సమతుల్యం కోల్పోయే స్థితి ధాకా వచ్చింది. ఈ మధ్యకాలంలో మానవుడు తన తప్పిదాన్ని గుర్తించి ప్రకృతి సంపదను ఇష్టారాజ్యంగా కొల్లగొట్టే వివిధ తన విధానాన్ని మార్చుకొని పర్యావరణ పర్యావరణాన్ని పరిరక్షించి మెరుగుపరిచే కార్యక్రమంలో పడ్డాడు. మన ప్రకృతిలోని సకల కారకాలు శక్తులు ప్రక్రియలు భౌతిక వనరులు వంటివి అనేక అంశాలు సంయుక్త స్థితి మన సహజ పర్యావరణం పర్యావరణం యొక్క వేరు అంశాలు కావు .భూతలంపై ఏ ప్రాంతంలోనైనా మానవుడు ఆవాసం ఏర్పరచుకోవాలంటే పర్యావరణంతో సర్దుబాటు చేసుకుని జీవించాలి. పర్యావరణానికి ప్రాణికోటికి మధ్య ఉన్న సంబంధం అవినాభావ సంబంధం మానవుని విషయంలో ఈ అవినాభావ సంబంధం ఇంకా బలమైంది. పర్యావరణం రకరకాల జీవరాసులకు రకరకాల ఆవాసాలను సమకూర్చి వాటి జీవన విధానాన్ని ప్రభావితం చేసి అందులోని మార్పులను తీసుకువస్తుంది. జీవరాశులన్నింటిలో మానవుడు తెలివైనవాడు. శక్తివంతుడు ఆధునిక విజ్ఞానం సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మానవుడు పర్యావరణాన్ని ప్రభావితం చేసే స్థాయి నుండి పర్యావరణం లోకి మౌలిక సంఘటనను మార్పు చేసే స్థాయికి వచ్చాడు. ఇది పరిధికి మించిన పూర్తి జీవా వర్ణానికి మానవునికి హానికరమైన స్థాయిని చేరుకుంది. ప్రస్తుతం పర్యావరణ ప్రభావం క్లుప్తంగా మానవుని యొక్క పర్యావరణం ప్రభావం మీద పర్యావరణం పై మానవుని ప్రభావం మీద ఆధారపడి ఉంది. పర్యావరణం మానవ జీవితాన్ని మూడు మార్గాలలో ప్రభావితం చేస్తుంది ఒకటి జీవ భౌతిక పరిమితుల ద్వారా రెండు ప్రవర్తన నియంత్రణ ద్వారా మూడు లభ్యత ద్వారా ఒక ప్రాంత వాతావరణము శీతోష్ణతి పరిస్థితులు ప్రాంతీయంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలు మానవుని క్షేమాన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నాయి. సకల జీవన ప్రక్రియను ప్రభావితం చేస్తాయి. ఈ పర్యావరణంశాలు వేరు వేరు కలయికలతో భూతలంపై వివిధ ప్రాంతాల్లో ఉండే మానవజాతులను ప్రభావితం చేయడమే గాక ఆ జాతి లక్షణాలను కూడా నియంత్రించాయి.



మానవుల సిద్ధాంతాలు సంస్కృతులను కూడా పర్యావరణం ప్రభావితం చేసి నిర్దేశిస్తుంది. మానవుని సామాజిక ఆర్థిక రాజకీయ ప్రవర్తన తదితర అంశాలు పర్యావరణ అంశాలపై అతనికి గల దృక్పథం వాటిని అతను ప్రతిక్రియలపై కూడా కొంతవరకు ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఒక ప్రాంతంలో సంభవించే అగ్నిపర్వతాలు భూకంపాలు వరదలు, తుఫానులు కరువులు వంటి ప్రకృతి విపత్తుల తీవ్రతను కూడా పర్యావరణం వల్ల మానవుని దృక్పథాన్ని అతని ప్రతిక్రియలను ప్రభావితం చేస్తాయి. వనరుల లభ్యత అనేది మానవ కార్యక్రమాలను ప్రభావితం చేసి అతి ముఖ్యమైన పర్యావరణ అంశం. మనకు లభించే పునరుత్పత్తి వనరులు తరిగిపోయే నాణ్యత పరిణామాలపై మానవ కార్యకలాపాలు ఆర్థిక సౌలభ్యత సామాజిక వ్యవస్థలు రాజకీయ సుస్థిరత అంతర్జాతీయ సంబంధాలు ఆధారపడి ఉన్నాయి.

**పర్యావరణంపై మానవుని ప్రభావం అకాల వర్షాలు**

పర్యావరణ వ్యవస్థలో మానవుడు వేరు వేరు ముఖ్య భూమికలను పోషిస్తున్నాడు. వివిధ స్థాయిలో గల జీవ మానవుడు ప్రాచీన మానవుడు భౌతిక మానవుడు సామాజిక మానవుడు ఆర్థిక మానవుడు సాంకేతిక మానవుడు పోషిస్తున్న భూమికలను ఈ పర్యావరణ స్థాయిలను మానవ యొక్క అభివృద్ధి క్రమంలో పోషించినవే.20వ శతాబ్దంలో విపరీతంగా పెరిగిన జనాభా అవసరాలు తీర్చడానికి అధిక మోతాదులు సహజ వనరులను ఉపయోగించాల్సి వచ్చింది. 19 శతాబ్దంలో ద్వితీయ అర్ధంలో వచ్చిన పారిశ్రామిక విప్లవం దాంతోపాటే అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మానవ పర్యావరణ సంబంధాలలో విపరీతమైన మార్పులను



తీసుకువచ్చింది. రాను రాను మానవుడు పర్యావరణం మధ్య మిత్ర భావం స్థాయిలో అమిత్ర భావం చోటుచేసుకుంది. పర్యావరణం పై నేటి మానవ కార్యకలాపాలు ప్రభావం వైవిధ్యంగాను సంక్లిష్ట మారాయి. మానవుడు ఏదైనా ఒక సాధ్య స్థితి లేక ప్రక్రియలో తెచ్చిన మార్పు ఆవాస వ్యవస్థలోని జీవనిర్జీవ అంశాలకు వరుస పరిణామక్రమాలకు దారితీసాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ ప్రభావం వ్యవసాయం చేయడానికి అడవులు గడ్డి మైదానం తొలగించడం వలన పర్యావరణ సమస్య ఏర్పడింది. అలాగే వాణిజ్య ఉపయోగాలకు చెట్లు నరకడం వలన కూడా పర్యావరణ సమస్య ఏర్పడింది. యాంత్రికరణ అధిక దిగుబడి విత్తనాలు వాడకం నీటిపారుదల సౌకర్యాలు కలిగించడం లాంటి మార్పుల వల్ల వ్యవసాయ రంగంలో విపరీతమైన మార్పులు రావడం వల్ల రకరకాల పురుగుమందులు కూడా పర్యావరణ అసూయతకు కారణమవుతున్నాయి. పర్యావరణ కాలుష్యం ద్వారా పర్యావరణ స్థితి దిగజారడం ద్వారా ఈ క్రింది ఫలితాలు సంభవిస్తున్నాయి. అవి రసాయనిక ఎరువులు పురుగుమందులు లాంటివి అతిగా వాడడం వల్ల విషపూరిత పదార్థాలు ఆవాస వ్యవస్థలోకి వదలబడి అందులోని ఆహార గొలుసులను ఆహార వలలతో హానికర మార్పులు సంభవించాయి. పరిశ్రమల నుండి జలాశయాలలోకి మొదలపడే వ్యర్థ పదార్థాలు వాటి కాలుష్యం వల్ల కూడా ఆవాస సమతుల్యాన్ని అస్థిరపరుస్తున్నాయి. నగరికరణ పరిశ్రమలు భూతల వినియోగ పద్ధతిలోని మార్పులు వృక్షజాల ఆచార్దన తరుగుదల వంటి అనేక దీర్ఘకాల వాతావరణ అంశాల వల్ల పర్యావరణ మార్పునకు దారితీస్తున్నాయి. నగరికరణ పరిశ్రమలు భూతల వినియోగ పద్ధతిలో మార్పులు, మానవ ఆర్థిక కార్యక్రమాలు భూమి యొక్క ఉష్ణోగ్రత సమతుల్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రపంచ స్థాయిలో వాతావరణం మార్పుల వల్ల ప్రపంచ పర్యావరణం తీవ్రంగా దెబ్బతిన్నది. ఇంధనాలు ఎక్కువగా వాడడం వల్ల వాతావరణంలో సి ఓ టు 2090 పిపిఎం నుండి 319 పిపిఎంకు పెరిగింది. దీనివల్ల వాతావరణ ఉష్ణోగ్రతలు పెరిగి. అకాల వర్షాలు సంభవిస్తున్నాయి. క్లోరో క్లోరో కార్బన్ వాతావరణంలోకి వెళ్లడం వల్ల ఓజోన్ దెబ్బతిన్నది. దీని ఫలితంగా కాలం కాని కాలంలో వర్షాలు కురుస్తున్నాయి. ఒకవైపు అతివృష్టి ఒకవైపు అనావృష్టితో భారతదేశం విలవిలలాడుతుంది. ప్రస్తుత పర్యావరణ పై మానవ ప్రమేయం ఎన్నడూ లేని విపరీత స్థాయిలకు ధోరణిలకు కారణభూతం అవుతున్నాయి. ప్రస్తుతం మానవులు ఒక విషయాన్ని గుర్తించాలి. మానవ చర్యల ద్వారా కలిగే మార్పులకు తమలో లీనం చేసుకొని సర్దుకపోవల సామర్థ్యం నేర్చుకొని అభివృద్ధి అనే ప్రకృతి ధర్మాలను అతిక్రమించి సాధించేది కాదు. కావున ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం వీలైనటువంటి చెట్లను నాటడం ద్వారా పర్యావరణాన్ని మనకు అనుకూలంగా మార్చుకోవచ్చు. పర్యావరణ పరిరక్షణ అధ్యాయంగా మానవులు కృషి చేస్తే ప్రస్తుతం భారతదేశంలో సంభవిస్తున్న అకాల వర్షాలతో పాటు కరువు కాటకాలను జయించవచ్చు. వీటికి ప్రభుత్వ తోడ్పడుతోబాటు ప్రజలు ప్రకృతి నీ కాపాడు కోవడం కోసం నిరంతరం కృషి చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ సమతుల్యత కొరకు ప్రభుత్వాలు విధిగా హరితహారం పథకాల ద్వారా చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేయాలి. ప్రభుత్వాలతో పాటు తెలంగాణ ప్రాంతంలోని ప్రజలందరూ విధిగా ప్రకృతి సమతుల్యత ను కాపాడడం కోసం హరితహారం లాంటి మొక్కలు నాటే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉంది.

పందిరి శ్రీనివాసులు
ఎంఏ ( జాగ్రఫీ).
బిఈడి, ఎంసీజే (జర్నలిజం)
పిజిడిసిజే (జర్నలిజం).
(ఉస్మానియా యూనివర్సిటీ)



## ఫైర్ సేఫ్టీ అనుమతులు లేని అపార్ట్ మెంట్లపై

# చర్యలు తీసుకోవాలి


### ఆర్మూర్ అగ్నిమాపకాధికారికి వినతి




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) :** ఆర్మూర్ పట్టణంలో ఫైర్ సేఫ్టీ అనుమతులు లేని అపార్ట్ మెంట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పూజ నరేందర్ ఆర్మూర్ అగ్నిమాపకాధికారికి వినతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లోని కొట్మూర్ లో పాత నిమ్మల గార్డెన్ ఎదురుగా నిర్మిస్తున్న అపార్ట్ మెంట్ నిర్మాణం పూర్తిగా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారన్నారు. అపార్ట్ మెంట్ కు ఎలాంటి డివియేషన్ లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఏదైనా ప్రమాదాలు జరిగితే ఫైర్ ఇంజన్ కూడా తిరుగలేని పరిస్థితి ఉందన్నారు. అగ్నిమాపక అధికారులు అపార్ట్ మెంట్ ప్రాంతాలను పరిశీలించాలని, ప్రమాదాలు జరిగితే ఫైర్ ఇంజన్ వెళ్లేలా చూడాలని, ప్రాణనష్టం జరుగకుండా చూడాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో శ్రావణ్, పథ్వీ తదితరులున్నారు.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు

# పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దయాకర్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) :**
నిజామాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది దయాకర్ గౌడ్ నియమితులయ్యారు. నిజామాబాద్ నగరానికి చెందిన దయాకర్ గౌడ్ సీనియర్ న్యాయవాదిగా కాంగ్రెస్ లీగల్ సెల్ లొ వివిధ హోదాలలో పనిచేశారు. రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కో కన్వీనర్ గాను పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాద జేఏసీ తరపున పోరాటం చేశారు. నిజామాబాద్ జిల్లా కోర్టులో దాదాపు రెండు దశాబ్దాలుగా న్యాయవాది గా పనిచేసి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కావడం పట్ల జిల్లా కోర్టులోని సీనియర్, జూనియర్ న్యాయవాదులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు రాష్ట్ర పీసీసీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల బాధితుల పక్షాన వాదించి వారికి న్యాయం చేసేలా కృషి చేస్తానని దయాకర్ గౌడ్ తెలిపారు.

## మాణిక్ భవన్

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధానకార్యదర్శి తెరల శ్రీధర్ గుప్తా మాణిక్ భవన్ పాఠశాలలో నిర్వహించిన పుస్తకాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాయ్ అమ్ముకునే స్థాయి నుండి దేశప్రధానిగా ఎదిగి భారతదేశన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మోదీని భావి తరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆడబిడ్డ పుట్టిననాటి నుండి విద్య, వైద్యం, పెళ్లి చేసుకునేవరకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అందులో భాగంగా బేటీ బచావో బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, పోషణ మహా వంటి పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. అగ్రవర్ణ పేద విద్యార్థుల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 శాతం తీసుకొచ్చి విద్య ఉపాధిలో అవకాశాలు కల్పించడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అగ్రవర్ణ పేద కుటుంబాలు అన్ని బిజెపి ప్రభుత్వానికి రుణపడి ఉన్నారని తెలిపారు. మాణిక్ భవన్ పాఠశాలను రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తాని అన్నారు. విద్యార్థులకు మౌలిక సౌకర్యాలతో పాటు అన్ని వసతుల ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. వినయం, విధేయత, విద్యకు మారుపేరుగా ప్రఖ్యాతలు కలిగిన మాణిక్ భవన్ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ , మాణిక్ భవన్ పాఠశాల అధ్యక్షులు ఇంగు శివ ప్రసాద్, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్, క్యాషియర్ గాలి నాగరాజు, ఆర్య వైశ్య సంఘ సభ్యులు మాణిక్ భవన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.


Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300,
Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

మొదటి వేలం తేదీ : 03.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ LTD, Bldg. నెం.6-6-11/3/14/1, 1వ అంతస్తు, బి.రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్ (ఆదిలాబాద్ తాలూక్)
2వ వేలం తేదీ : 17.10.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, BLDG. నెం.6-6-11/3/14/1, 1వ అంతస్తు, బి.రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్, M.G. రోడ్, ఆదిలాబాద్ (ఆదిలాబాద్ జిల్లా)
అదిలాబాదు-ద్వారకా నగర్ (2244)- MAL- 14017, 14261, 14287, 14395, 14804, MSL- 32821, 32893, 33682, IPL- 394, MHL- 5, 69, 244, 257, ఆదిలాబాద్-M G రోడ్ (2243)- MAL- 6488, 7122, MSL- 19716, MHL- 100, MBL- 3123,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అదిలాబాదు-ద్వారకా నగర్ (2244)- MSL- 45557, ఆదిలాబాద్-M G రోడ్ (2243)- MHL- 5725, 5946,

మొదటి వేలం తేదీ : 06.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ LTD, D.No: 1-1-83/15/1A, 1వ అంతస్తు, BSNL ఆఫీస్ దగ్గర, తడ్కోల్ రోడ్, బాన్సువాడ 08466226660 (బాన్స్వాడ తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H. నం:5-5-72 HDFC వివేకానంద కాలనీ పైన 1వ అంతస్తు, కామరెడ్డి (కామారెడ్డి జిల్లా)
బాన్సువాడ (AP)(2299)- MAL- 10596, 10966, 11999, MSL- 27986, 28423, 28810, 29094, 29177, 29189, MHL- 28,

మొదటి వేలం తేదీ : 06.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-5-114/36/6 నుండి 12, మొదటి అంతస్తు, ఎదురుగా: రామకృష్ణ థియేటర్, నిజామాబాద్ రోడ్, బాన్సువాడ (బాన్స్వాడ నిజామాబాద్ రోడ్ తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H. నం:5-5-72 HDFC వివేకానంద కాలనీ పైన 1వ అంతస్తు, కామరెడ్డి (కామారెడ్డి జిల్లా)
బాన్స్వాడ-నిజాంబాద్ రోడ్ (3986)- MDL- 73, ZIP- 93,

మొదటి వేలం తేదీ : 09.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నం.1-5-75/72/B, 1వ అంతస్తు, సమీపంలో. మహాలక్ష్మి జ్యువెలరీ మార్కెట్, బైంసా08752-232299 (ముధోల్ తాలూక్)
2వ వేలం తేదీ : 17.10.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి పేరు.5-11-24, 1వ అంతస్తు, షాప్ నెం.5, దత్తా సాయి కాంప్లెక్స్, మోహన్ ఎలక్ట్రానిక్స్ దగ్గర, పాత బస్ స్టాండ్, నిర్మల్ (నిర్మల్ జిల్లా)
బైంసా (AP)(3662)- MAL- 14983, 15103, 15757, 16019, 16159, 16180, 16333, 16527, 16813, MSL- 19949, 21237, ZIP- 37,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- బైంసా (AP)(3662)- MAL- 24086, MHL- 3379,

మొదటి వేలం తేదీ : 10.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం: 13-69/17, 13-69/18, మొదటి అంతస్తు, కొత్త బస్ స్టాండ్ ఎదురుగా (భీమ్గల్ తాలూకా)
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
భీమ్గల్ (TE)(4973)- MAL- 1054, 1141, MSL- 1626,

మొదటి వేలం తేదీ : 10.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం 1 4 338 SBH బస్ స్టాండ్ మెయిన్ రోడ్ పైన మొదటి అంతస్తు (బోధన్ తాలూకా)
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
బోధన్ (AP)(3948)- MAL- 6348, 6544, 6631, MSL- 13369,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- బోధన్ (AP)(3948)- MSL- 23306, 23449,

మొదటి వేలం తేదీ : 15.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H నెం 7-64, 1వ అంతస్తు C.B. వెంకటేశం క్లాత్ స్టోర్ ఎదురుగా, మెయిన్ రోడ్ దుబ్బాక-502108 (దుబ్బాక తాలూక్)
2వ వేలం తేదీ : 18.10.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., #9-3-139, 1వ అంతస్తు, మెదక్ రోడ్, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా)
దుబ్బాక్ (TE)(4741)- MAL- 3473, 3964, MSL- 4385, 4405,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- దుబ్బాక్ (TE)(4741)- MSL- 14860,

మొదటి వేలం తేదీ : 07.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ H నెం: 1-46/1/1, మొదటి అంతస్తు, ప్రధాన రోడ్డు, జన్నారం (గ్రామం & మండలం) (జన్నారం తాలూకా)
2వ వేలం తేదీ : 21.10.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127. మొదటి అంతస్తు. అమర్‌కృష్ణ లోడ్జ్. ఎస్టీ రోడ్. జడ్చర్ల. 509301, మెహబూబ్‌నగర్, తెలంగాణ (మెహబూబ్‌నగర్ జిల్లా)
జన్నారం (TE)(5113)- MDL- 54, MML- 15,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జన్నారం (TE)(5113)- MSL- 6073,

మొదటి వేలం తేదీ : 13.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం. 8-59 నుండి 8-59/3 1వ అంతస్తు, భగత్ సింగ్ రోడ్ (జోగిపేట తాలూకా)
2వ వేలం తేదీ : 21.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ పక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్, సంగారెడ్డి (సంగరెడ్డి జిల్లా)
జోగిపేట్ (AP)(4443)- MAL- 8751, 9213, 9430, MSL- 10453,

మొదటి వేలం తేదీ : 06.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.NO:5-5-72 1వ అంతస్తు HDFC వివేకానంద కాలనీ, కామారెడ్డి 08468224046 (కామరెడ్డి తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H. నం:5-5-72 HDFC వివేకానంద కాలనీ పైన 1వ అంతస్తు, కామరెడ్డి (కామారెడ్డి జిల్లా)
కామారెడ్డి-వివేకానంద కాలనీ (3414)- MAL- 10363, 10378, 11153, 11342, MHL- 234, MBL- 3250,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కామారెడ్డి-వివేకానంద కాలనీ (3414)- MSL- 28183, 28358, 28787,

మొదటి వేలం తేదీ : 09.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్. HNO:- 9-128/A 9-128/B, గ్రౌండ్ ఫ్లోర్, ఖానాపూర్ (గ్రామం మరియు మండలం), నిర్మల్ జిల్లా, PIN:504203, తెలంగాణ రాష్ట్రం. (ఖానాపూర్ తాలూకా)
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
ఖానాపుర (TE)(5152)- MAL- 374, 551,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఖానాపుర (TE)(5152)- MSL- 10404, 11334, 11608, MHL- 5024,

మొదటి వేలం తేదీ : 04.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 2-2-87 నుండి 90 మెయిన్ రోడ్ పోస్ట్ & MDL: కోరుట్ల, కరీంనగర్, ఫోన్ 08725254449 (కోరుట్ల తాలూక్)
2వ వేలం తేదీ : 18.10.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #2-5-259, మొదటి అంతస్తు, రాంబజార్ రోడ్, జగిత్యాల (జగిత్యాల జిల్లా)
కోరుట్ల (AP)(3716)- MAL- 5400, 5650, MSL- 10403, 10442, 10445, SRS- 33,

మొదటి వేలం తేదీ : 08.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ LTD, H.No.1-9-1/1/E/6, శ్రీ సిద్ధిలింగ కాంప్లెక్స్, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, చమన్ (మెదక్ తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం - 3-9-124 మరియు 3-9-125, HDFC బ్యాంక్ పక్కన, ఆటో నగర్ మెదక్ (మెదక్ జిల్లా)
మెదక-ఆటో నగర్ (4212)- MHL- 229, మెదక్-రితెహున్ బజార్ (0769)- MAL- 14261, 14629, MSL- 48246, 48917, తూప్రాన్ (AP)(3836)- MAL- 9147, 9347, 9767, MSL- 12788, MHL- 171,

మొదటి వేలం తేదీ : 04.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం:1-10-199 &1-10-201 APSRTC బస్టాండ్ దగ్గర మెట్‌పల్లి (మెట్‌పల్లి తాలూక్)
2వ వేలం తేదీ : 18.10.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #2-5-259, మొదటి అంతస్తు, రాంబజార్ రోడ్, జగిత్యాల (జగిత్యాల జిల్లా)
మెట్‌పల్లీ (AP)(2468)- MAL- 12827, SRS- 10, MHL- 97, 465, 621,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- మెట్‌పల్లీ (AP)(2468)- MSL- 28802,

మొదటి వేలం తేదీ : 10.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H నెం: 4-1/2B (నందిపేట తాలూకా)
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
నందిపేట్ (TE)(4738)- MAL- 4203, 4597, 4754, 5072, 5291, 5393, 5413, MSL- 3215, 3377,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నందిపేట్ (TE)(4738)- MSL- 13319,

మొదటి వేలం తేదీ : 13.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-2-3-142, మొదటి అంతస్తు (నారాయణఖేడ్ తాలూకా)
2వ వేలం తేదీ : 21.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ పక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్, సంగారెడ్డి (సంగరెడ్డి జిల్లా)
నారాయణఖేడ్ (AP)(4287)- MAL- 8923, 9308, 9867, 9896, MSL- 15585,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పెదశంకరంపేట - నారాయణఖేడ్ (5393)- MSL- 548,

మొదటి వేలం తేదీ : 08.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, లిమిటెడ్ బిల్డింగ్ నెం.1, మొదటి అంతస్తు, హనుమాన్ టెంపుల్ దగ్గర, మెయిన్‌రోడ్, నర్సాపూర్, మెదక్ జిల్లా-502313 (నర్సాపూర్ తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం - 3-9-124 మరియు 3-9-125, HDFC బ్యాంక్ పక్కన, ఆటో నగర్ మెదక్ (మెదక్ జిల్లా)
నర్సాపూర్ (AP)(3581)- MAL- 15064, 15950, MHL- 351, MBL- 6709,

మొదటి వేలం తేదీ : 09.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం.5-11-24, 1వ అంతస్తు, షాప్ నెం.5, దత్త సాయి కాంప్లెక్స్, మోహన్ ఎలక్ట్రానిక్స్ దగ్గర, పాత బస్ స్టాండ్, నిర్మల్ (నిర్మల్ తాలూకా)
2వ వేలం తేదీ : 17.10.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి పేరు.5-11-24, 1వ అంతస్తు, షాప్ నెం.5, దత్తా సాయి కాంప్లెక్స్, మోహన్ ఎలక్ట్రానిక్స్ దగ్గర, పాత బస్ స్టాండ్, నిర్మల్ (నిర్మల్ జిల్లా)
నిర్మల్ (AP)(3248)- MAL- 13296, 13391, MHL- 147, 278, ZIP- 57,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నిర్మల్ (AP)(3248)- MSL- 26708,
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
నిర్మల్ - మంచేరియల్ X రోడ్ (5153)- MAL- 331, 447, MSL- 300, 561, 575, NCA- 102, MHL- 155,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నిర్మల్ - మంచేరియల్ X రోడ్ (5153)- MML- 808,

మొదటి వేలం తేదీ : 11.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి సంఖ్య: 9-2-149 (కొత్తది) 9-2-107 (పాతది), మొదటి అంతస్తు (నిజామాబాద్ - క్విలా రోడ్ తాలూకా)
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
నిజామాబాద్ - క్విలా రోడ్ (5031)- MAL- 924, 1043, MSL- 1414,

మొదటి వేలం తేదీ : 11.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,#7-1-61/1, మొదటి అంతస్తు, రామ్ గోపాల్ స్ట్రీట్, నిజామాబాద్-503001, 08462-233159AP (నిజామాబాద్ తాలూక్)
2వ వేలం తేదీ : 17.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
నిజామాబాదు-కంఠేశ్వర్ (2116)- MAL- 12247, 12294, 12307, 12551, 12624, 12894, MHL- 54, నిజామాబాదు (0886)- MHL- 216, MML- 2880, నిజామాబాదు-ఆర్మూరు (2840)- MAL- 10859, 10913, 11119, 11786, 11807, నిజామాబాద్-హైదరాబాద్ రోడ్ (2730)- MAL- 7391, 8112, 8114, MHL- 32, 90, నిజామాబాద్-బోదన్ రోడ్ (2392)- MAL- 16190, 16691, 16763, 17036, 17301, MSL- 27337, 27832, 28102, 29238, MBL- 4550, ZIP- 71, BTB- 23, ZIL- 127, 128,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నిజామాబాదు-వినాయక్ నగర్ (4774)- MPL- 322, నిజామాబాదు-కంఠేశ్వర్ (2116)- MDL- 472, నిజామాబాదు (0886)- MHL- 4885, నిజామాబాదు-ఆర్మూరు (2840)- MSL- 23789, 24300, నిజామాబాద్-హైదరాబాద్ రోడ్ (2730)- MSL- 20600, నిజామాబాద్-బోదన్ రోడ్ (2392)- LMS- 259,

మొదటి వేలం తేదీ : 07.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం: 3-109/12, మొదటి అంతస్తు, ప్రధాన రోడ్డు (పిట్లం తాలూకా)
2వ వేలం తేదీ : 21.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H. నం:5-5-72 HDFC వివేకానంద కాలనీ పైన 1వ అంతస్తు, కామరెడ్డి (కామారెడ్డి జిల్లా)
పిట్లం (TE)(5005)- MAL- 730, 916,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పిట్లం (TE)(5005)- MSL- 4358, 4704,

మొదటి వేలం తేదీ : 16.10.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, BIDG.నం.6-2-19/5 మొదటి అంతస్తు, ఎదురుగా. రైతు బజార్ మెయిన్ రోడ్ సంగారెడ్డి, మెదక్ డిస్ (సంగారెడ్డి తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ పక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్, సంగారెడ్డి (సంగరెడ్డి జిల్లా)
పోతిరెడ్డిపల్లి (AP)(2632)- MAL- 5808, సదాశివ్‌పేట్ (AP)(2631)- MAL- 13860, MSL- 27540, 28109, 29123, 29350, ZIP- 106, సంగారెడ్డి (0878)- MAL- 14404, 14562, 14891, 14969, 15301, 15576, సంగారెడ్డి-భవాని నగర్ (3013)- MAL- 8491, 8640, 8663,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పోతిరెడ్డిపల్లి (AP)(2632)- MSL- 23454, 26287, సదాశివ్‌పేట్ (AP)(2631)- MAL- 10486, MHL- 5977, 6667, MLM- 2336, సంగారెడ్డి-భవాని నగర్ (3013)- MSL- 27102,

మొదటి వేలం తేదీ : 15.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్. నెం: 8-2-25 నుండి 29 వరకు, మొదటి అంతస్తు, ఎం.జి. మోటవర్స్, పాత బస్ స్టాండ్ ఎదురుగా. సిద్దిపేట-502103 (సిద్దిపేట తాలూకా)
2వ వేలం తేదీ : 18.10.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., #9-3-139, 1వ అంతస్తు, మెదక్ రోడ్, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్: 502103 (సిద్దిపేట జిల్లా)
సిద్దిపేట-రైతు బజార్ (3070)- MAL- 10000, MSL- 28790, 28814, 28863, 28894, సిద్దిపేట (1016)- MAL- 24134, 24566, 24652, 24882, MSL- 56305, IPL- 445, MBL- 8498, 8553, ZIP- 118, WBP- 162,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సిద్దిపేట - హైదరాబాద్ రోడ్ (5239)- MLM- 314, సిద్దిపేట-రైతు బజార్ (3070)- MSL- 36663, సిద్దిపేట (1016)- MSL- 65958, MPL- 657,

మొదటి వేలం తేదీ : 14.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, గాంధీ రోడ్ (రాజన్న సిరిసిల్ల తాలూక్)
2వ వేలం తేదీ : 18.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., 5-7-10 1వ అంతస్తు, శ్రీ సాయి రాధాకృష్ణ కాంప్లెక్స్ అంబకర్ చౌక్ దగ్గర, ఎదురుగా: మున్సిపాల్ ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్, గాంధీ రోడ్, సిరిసిల్లా (సిరిసిల్లా జిల్లా)
సిరిసిల్ల (AP)(2383)- MAL- 11022, 11332, 11741, 12011, MSL- 25252, 26028, SRS- 63, MHL- 198, 213, 492, 569,

మొదటి వేలం తేదీ : 03.10.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno:1-18/1 ఎదురుగా: సేవాలాల్ మహారాజ్ హాస్పిటల్ (UTNOOR తాలూక్)
2వ వేలం తేదీ : 17.10.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, BLDG. నెం.6-6-11/3/14/1, 1వ అంతస్తు, బి.రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్, M.G. రోడ్, ఆదిలాబాద్ (ఆదిలాబాద్ జిల్లా)
ఉట్నూర్ (TE)(4987)- MSL- 1496, 1783, MDL- 25,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఉట్నూర్ (TE)(4987)- MSL- 6075, 7624, MPL- 150,

మొదటి వేలం తేదీ : 07.10.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్ నం:1-1-78/2, ఎల్లారెడ్డి (గ్రామం) (ఎల్లారెడ్డి తాలూక్)
2వ వేలం తేదీ : 21.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H. నం:5-5-72 HDFC వివేకానంద కాలనీ పైన 1వ అంతస్తు, కామరెడ్డి (కామారెడ్డి జిల్లా)
యెల్లారెడ్డి (TE)(4746)- MAL- 1831, 1832, 1948, 2002, MBL- 308,

మొదటి వేలం తేదీ : 13.10.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, BLDG నెం: 2-1-9/1-B, 1వ అంతస్తు, సెంట్రల్ మాల్, (జహీరాబాద్ తాలూకా)
2వ వేలం తేదీ : 21.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ పక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్, సంగారెడ్డి (సంగరెడ్డి జిల్లా)
జేహీరాబాద్-అల్లిపూర్ (4119)- MSL- 31189, 31856, MHL- 344, ZIP- 47, జేహీరాబాద్ (AP)(2205)- MAL- 6975, MSL- 29551, 30876, MHL- 89, 189,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జేహీరాబాద్-అల్లిపూర్ (4119)- MHL- 8948, MLM- 1181, MPL- 718, 170, జేహీరాబాద్ (AP)(2205)- MSL- 43663,

మొదటి వేలం తేదీ : 04.10.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 2-5-259, మొదటి అంతస్తు, రామ్ బజార్ రోడ్ (జగ్టియల్ తాలూకా)
2వ వేలం తేదీ : 18.10.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #2-5-259, మొదటి అంతస్తు, రాంబజార్ రోడ్, జగిత్యాల (జగిత్యాల జిల్లా)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జగ్తిఅల్ (AP)(4340)- MLM- 718,

గమనిక:- వేలం వేసే తేదీ (03.10.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : నిజామాబాదు
Date : 19.09.2025

For Muthoot Finance,
MM/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62


## సీఐ మన్మధ కుమార్ చేతుల మీదుగా

# విద్యార్థులకు టై బెల్ట్‌లు అందజేత




**మునుగోడు సెప్టెంబర్ 19 (నినాదం)**
మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం. దేవులమ్మ నాగారం గ్రామంలోని, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ చేతుల మీదుగా టై, బెల్టులు అందించడం జరిగింది. అనంతరం సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో చదువుకోవాలని, చదువు నేర్పే గురువులను గౌరవించాలని, నైతిక విలువలు పెంచుకోవాలని, నేటి ఆధునిక సమాజంలో జరుగుతున్న మోసాలు గురించి తెలుసుకోవాలని, వాటిని అరికట్టే చర్యల్లో మీరు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి, చదువు యొక్క అవశ్యకత గురించి తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఏ విధంగా ఎదగాలో విద్యార్థులకు బోధించడం జరిగింది. మీరు మిమ్ములను కన్న తల్లిదండ్రులకు మీ ఊరికి విద్యను బోధించిన గురువులకు మంచి పేరు తీసుక రావాలని, వారికి బోధించారు. కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రెడ్డి, మరియు పాఠశాల సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోన్ ఇప్పిస్తానని మహిళకు మోసం

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) :**
హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు ద్వారా 20 లక్షల రూపాయల లోన్ ఇప్పిస్తానని తన వద్ద నుంచి రూ. 88 వేలు తీసుకుని మోసం చేసిన మోహన్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మేరీ అనే మహిళ 4వ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు నూతన గృహ నిర్మాణం కొరకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నందు 20 లక్షల రూపాయల లోన్ ఇప్పిస్తానని మోహన్ నమ్మబలిగాడని అతని మాయ మాటలు నమ్మి తాను బ్యాంకులో డబ్బులు వేయాలని ఫోన్ చేయడంతో డబ్బులు వేశానని ఇప్పటివరకు 88 వేల రూపాయలు బ్యాంకులో ఫోన్ పే ద్వారా ఇచ్చానని అదేవిధంగా నగదు రూపేనా 40 వేల రూపాయలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. తర్వాత మోహన్ ఫోన్ లో స్పందించకపోవడంతో బ్యాంకులో విచారణ చేయగా మోహన్ అనే వ్యక్తి గతంలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేసేవాడని, ఆ వ్యక్తి మోసాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఆయనను బ్యాంకు నుంచి తొలగించడం జరిగిందని తెలిపారన్నారు. ఇదే విషయమై మోహన్ ను ఫోన్ లో నిలదీస్తే తనకేమీ తెలియదని ఏమి చేసుకుంటావో చేసుకో అని బెదిరిస్తున్నాడని బాధితురాలు వాపోయింది. శుక్రవారం నగరంలోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్లో బాధితురాలు మెరీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



అనంతరం మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయలక్ష్మి మాట్లాడుతూ మోహన్ అనే వ్యక్తి మహిళలను టార్గెట్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడని చాలామంది ఆడవాళ్ళ దగ్గర లోన్లు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని తెలిసిందన్నారు. పోలీసు అధికారులు మోహన్ పై చర్యలు తీసుకుని మహిళలను మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రెవెన్యూ దరఖాస్తులపై

# విచారణలో వేగం పెంచాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, అసైన్డ్ భూముల విచారణ, భూ భారతి, 22-ఏ తదితర కీలక అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా దరఖాస్తుల స్థితిని తెలుసుకున్న కలెక్టర్ దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలంటే అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆదారంగా క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ రికార్డుల ప్రామాణికతను నిర్ధారిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల అరెస్టులను ఖండించండి

### అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి, శోభారాణి, సిఐటియు కే.ఉన్ని కృష్ణన్



**అల్వాల్, సెప్టెంబర్ 19 (నినాదం):** అంగన్వాడి వర్కర్ల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అంగన్వాడి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి శోభారాణి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాసిఐటీయూ కోశాధికారి ఉన్ని కృష్ణ న్ పేర్కొన్నారు అల్వాల్ ప్రాజెక్ట్ నాయకులు అంగన్వాడి వర్కర్లను, మల్కాజిగిరి , నేరేడ్మెట్, అల్వాల్ పోలీస్ అక్రమ అరెస్ట్ నుప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. ప్రభుత్వం గొప్పగా చెప్పుతున్న ప్రజా పరిపాలన ప్రజావాణి కార్యక్రమంలో తమ బాధను చెప్పుకోవడానికి వెళ్తున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి, మల్కాజిగిరి సెక్టార్, అల్వాల్ సెక్టార్ నాయకుల ముందస్తు అరెస్టు చేయడం ప్రజా పరిపాలనకు నిదర్శనమా అని ప్రశ్నించారు?? ప్రజలకు సమస్య ఉన్నప్పుడు గత ప్రభుత్వం పెట్టిన గోడని కూలగొట్టిందని గొప్పగా చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నది ఏమిటి అని సిఐటియు కోశాధికారి ఉన్నికృష్ణ అన్నారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో మెమోరాండం ఇవ్వడానికి వస్తున్నామని తెలుసుకున్న ప్రభుత్వం ఏ కారణం లేకుండానే అంగన్వాడీ టీచర్లను హెల్పర్స్ ను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ ఖండిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనా అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలు పాల్పడడం ఎంతవరకు సరైనది అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తున్నానన్నారు. ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు తమ సమస్యల గురించి విన్నవించడం పోరాడడం పాపమా నేరమా ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి దారుణాలను వ్యతిరేకించాల్సిన అవసరం లేదా పీఎం శ్రీవిద్యను ప్రతీకరణ చేసి అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయి కానీ ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని యూనియన్లు అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుకోవడం తప్ప ఇలాంటి కార్యక్రమాలు వర్కర్ల పట్ల ప్రభుత్వానికి పున్న సాన్నిహిత్యాన్ని తెలుపుతాయి ఎట్టి పరిస్థితులను ఈ నిర్ణయాలు ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే పోరాటం తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగాప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నానన్నారు.

## ట్రిపుల్ఆర్ పాత అలైన్మెంట్ కొనసాగించాలి



**వికారాబాద్, సెప్టెంబర్ 19(నినాదం):** ట్రిబుల్ ఆర్ రోడ్డు పాత అలైన్మెంట్ ను కొనసాగించాలని కోరుతూ శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట రైతులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. వారితో పాటు చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**వికారాబాద్, సెప్టెంబర్ 19 (నినాదం):** జిల్లా పరిధిలోని యాలాల మండలం జుంటుపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారునికి సంబంధించిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం లబ్దిదారుడు ఇసాక్ పటేల్ కు రూ.60 వేల రూపాయల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తానని చెప్పారు. వారితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు సిద్దయ్య గౌడ్, సిహెచ్ శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా నాయకులు



**వికారాబాద్, సెప్టెంబర్ 19 (నినాదం):** భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ పదాధికారులు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావును హైద్రాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతన కమిటీ ఉత్సాహం పనిచేయాలని అన్నారు. పార్టీలోని ఆయా స్థాయిలోని నాయకులందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు.

# ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల పాత్ర

### గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో విజయవంతంగా ముగిసిన ప్రయోగశాల చిన్న జంతువుల నిర్వహణ పద్ధతుల కార్యశాల





**పటాన్ చెరు. సెప్టెంబర్ 19(నినాదం):** ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల పాత్ర, వాటిని ఎలా నిర్వహించాలి అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం నిర్వహించిన ఒకరోజు కార్యశాల విజయవంతంగా ముగిసింది. ప్రయోగశాల చిన్న జంతువులలో ప్రాథమిక నిర్వహణ పద్ధతులు పేరిట చేపట్టిన వర్క్ షాపులో ముక్కు ద్వారా టీకాలు వేయడం, తుంటి నరం బంధనం, ఔషధ పరిశోధనలో జంతు నమూనాలు, చిన్న జంతువుల నిర్వహణ, లింగ నిర్ధారణ, ఎలుకలు, వాటి అంతర్గత శరీర నిర్మాణ శాస్త్రం వంటి కీలకమైన ప్రయోగాత్మక నైపుణ్యాలను నేర్పించారు. ఐసీఎంఆర్ లోని బయోమెడికల్ పరిశోధన కోసం జాతీయ జంతు వనరుల సౌకర్యం డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ కుమార్ గుప్తా ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రయోగశాల పరిశోధన, క్లినికల్ అనువాదం మధ్య కీలకమైన వారధిగా ప్రీ-క్లినికల్ అధ్యయనాల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనాత్మక కొత్త ఔషధాల కోసం నియంత్రిత జంతు అధ్యయనాలు, జీవశాస్త్రాలకు మార్గాలు, వైద్య పరికరాల కోసం జీవ అనుకూలత అధ్యయనాలు, రక్తస్రావం నిరోధించడం వంటి వాటిపై లోతైన అవగాహన కల్పించారు. ప్రీ-క్లినికల్ పరిశోధన సమయం, ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ, భద్రత, సమర్థత, విజయాన్ని నిర్ధారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని గుప్తా చెప్పారు. వైద్య పరిశోధనలో ఆవిష్కర్తలకు మద్దతు ఇచ్చే ఐసీఎంఆర్, సిడీఎస్సీవో, నీతి ఆయోగ్ యొక్క మెడ్ టెక్ మిత్ర గురించి కూడా ఆయన తెలిపారు. ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల పాత్ర, ప్రీ-క్లినికల్ అధ్యయనాలలో ఎలుకలు, వాటి చారిత్రక, వర్తమాన వినియోగాన్ని గీతం జంతు శాస్త్ర కన్సల్టెంట్ డాక్టర్ నేమాని హరిశంకర్ వివరించారు. జంతువుల నిర్వహణ, గుర్తింపు, ఔషధ నిర్వహణ మార్గాలు, మత్తు ఇవ్వడం వంటి వాటిని హైదరాబాదులోని సీసీఎంబీలో ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం. జెరాల్డ్ మహేష్ విశదీకరించారు. చివరగా, ప్రయోగశాల జంతువులకు సురక్షితమైన నిర్వహణ పద్ధతులు, జాగ్రత్తలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రయోగశాల పద్ధతులపై ఆచరణాత్మక అవగాహన, శిక్షణల ఆవశ్యకతలను వివరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విన్యాస్ మాయాసా కార్యశాల లక్ష్యాలను వివరించారు. స్నిగ్ధ, రిధిమ, దర్శినిల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో పాటు డాక్టర్ శ్రీకాంత్ గటాడి మధుర గానంతో ఈ కార్యశాల ఆరంభమైంది. ఈ కార్యశాలలో గీతంకు చెందిన 300 మంది విద్యార్థులు, అధ్యాపకులతో పాటు హైదరాబాదు చుట్టుపక్కల, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి దాదాపు 40 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ చేపట్టాలని ఎంపీ ఈటల రాజేందర్కు వినతి



**నాచారం, సెప్టెంబర్ 19 (నినాదం) :** నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షులు కొమ్మ గళ్ళ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని క్యాంపు కార్యాలయంలో కలవడం జరిగింది. నాచారం డివిజన్ హబ్సిగూడ చౌరస్తా నుంచి హెచ్ఎంటి నగర్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వరకు ఇరుకు రోడ్డు వలన నిత్యం ట్రాఫిక్ సమస్యలు, ఐఐసిటి ప్రహరి గోడ వలన ఇరుకుగా ఉన్న రోడ్డును విస్తరణ చేయాల్సిందిగా దీనికి ఐఐసిటి వారితో అలాగే రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇతర విభాగాలతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా ఎంపీ కి వివరించడం జరిగింది . నాచారం డివిజన్లో అనేక పాఠశాలలు ఉండడం వల్ల అలాగే ఇండస్ట్రియల్ ఏరియా ఉండడం వలన మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రధాన దారి కాబట్టి అనేక ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది సుమారు 15 నిమిషాలు కేవలం హెచ్ఎంటి నగర్ నుంచి హబ్సిగూడ వెళ్లడానికి సమయం పడుతుంది. ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి ఇదివరకు కూడా జిహెచ్ఎంసి వారిని కోరడం జరిగిందని మళ్లీ జిహెచ్ఎంసి అధికారులను ఈ రోడ్డు విషయమై మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవి నాయక్, డివిజన్ అధ్యక్షులు కుమ్మగల నవీన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అనిత పద్మా రెడ్డి, మల్కా ప్రకాష్, రవి కాంత్ నాయుడు, ఉదయ్ కిరణ్ రెడ్డి, బాలకృష్ణ, ఆనందకుమార్, నవీన్ రెడ్డి, వరలక్ష్మి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ అల్లం వెల్లుల్లి పట్టివేత



**వికారాబాద్, సెప్టెంబర్ 19(నినాదం):** నకిలీ అల్లం పేస్ట్ను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ఆదేశాలమేరకు పట్టుకున్నారు. ఈ వివరా లను శుక్రవారం ఎస్పీ వెల్లడించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా అధికా రుల బృందం తాండూరు పట్టణంలో నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ విక్రయిస్తున్న దుకా ణాలపై మెరుపు దాడులు నిర్వహించి భారీగా నకిలీ సరుకును స్వాధీ నం చేసుకోన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యాపా రులను అధికారులు గుర్తిం చారని చెప్పారు. తాండూర్ పట్టణంలో మణికంఠ కిరాణా షాప్ యజమాని పి. వీరన్న షాప్లో మొదట టాస్క్ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహిం చగా కల్తీ అల్లం వెల్లుల్లి లభించడంతో అతనిని అదుపు లోకి తీసుకోని విచారించిన నేపథ్యంలో మరిన్ని విషయాలు బహిర్గతమె_య్యాయి. హైదరా బాద్ అసిఫ్నగర్కు చెందిన ఇమ్రాన్ సలీమ్ కొనుగోలు తీసుకుం టున్నట్లు చెప్పగా అతనిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకోన్నారు. దీంతో ఏ వన్గా ఇమ్రాన్ సలీం కేసు నమోదు చేశారు. హైదరాబాద్లో ఇమ్రాన్ సలీం వద్ద సుమారు 166 కిలోల నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 5 కిలోల బాటిళ్లు 32, 1 కిలో బాటిళ్లు 6 ఉన్నాయి. అదనంగా 30 కిలోల కల్తీ అల్లం రెండు బస్తాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. ఏటూగా గుర్తించిన పి.వీరన్న నిర్వహిస్తున్న మణి కంఠ కిరాణం నుండి పి. వీరన్న 30 కిలోల నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ లభించింది. ఇందులో 500 గ్రాముల బాటిళ్లు 38, 200 గ్రాముల బాటి ళ్లు 48, మరియు 100 గ్రాముల బాటిళ్లు 25 ఉన్నాయి. మొత్తం 196 కిలోల నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తో పాటు, 60 కిలోల పాడైన అల్లం ముడి సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నకిలీ పేస్ట్ లో హానికరమైన రసాయనాలు, కృత్రిమ రంగులు వాడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ నకిలీ పేస్ట్ను ఆహార పదార్థాల్లో వాడడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని అధికారులు తెలి పారు. పట్టుబడిన నిందితుల ను, స్వాధీనం చేసుకున్న సరు కును తదుపరి విచారణ నిమి త్తం తాండూరు పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఈ నకిలీ సరుకు ఎక్కడ తయారు అవుతుంది, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీ సులు దర్యాప్తు కొనసాగిస్తు న్నారు. ఇటువంటి నకిలీ ఉత్పత్తులను నివారిం చడానికి భవిష్యత్తులో కూడా దాడులు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు.

## ఎన్ఎఫ్సీ వద్ద భూమి కబ్జా

### చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్19,(నినాదం):** ఉప్పల్ నియోజక వర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రు నగర్ కాలనీకీ ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టిఎస్ఐఐసి కీ సంబంధిం చిన సర్వే నెం 44, 45లోని ఎన్ఎఫ్సి వారు కాలీగా వదిలిపెట్టిన స్థలము కబ్జాలకు గురైతున్నది. ఇట్టి స్థలాన్ని అప్పట్లో మౌలాలి ఐలా వారికి ప్రభు త్వం వారు అప్పగించారని ఆయన వివరించారు. ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాలీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎన్ఎఫ్సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడ నీ ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు, దుర్గయ్య, నాగారం చంద్ర శేఖర్ రాపోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా ఏర్పాట్ల సమీక్ష సమావేశం



**పటాన్చెరు. సెప్టెంబర్ 19 (నినాదం):** రామచంద్రపురం డివిజన్ మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయంలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ,ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్,గ్రామ పురోహితులు బాలకృష్ణ పంతులు మరి యు వారి సభ్యులు ఏర్పాటుచేసిన బతుకమ్మ,దసరా,జమ్మి పూజ, రవాణాదహనకాండకు తేదీలను ఖరారు చేయడానికి గ్రామ పెద్దలు,అన్ని కులస్తుల పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి,అందరి సమక్షంలో అందరి అంగీకారంతో సెప్టెంబర్ 29 న బతుకమ్మ సాయంత్రం 05:30 గంటలకు, అక్టోబర్ 2న దసరా,జమ్మి పూజ సాయంత్రం 05:35 నిమిషాలకు,రావణదహన కండ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,అన్ని సంఘాల కులస్థులు. ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహాసభలు

### యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా చంద్రకాంత్, కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నిక





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (నినాదం):** యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రథమ మహాసభలు సెప్టెంబర్ 18,19వ తేదీలలో అల్వాలలో అభ్యాస కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా13 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చంద్రకాంత్, కార్యదర్శిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా కృషి,కీర్తన, సహాయ కార్యదర్శిగా గణేష్,సాయి,సిద్ధూ,శివ, నవదీప్,నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి, యు ఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారుడు అరుణ్ కుమార్, కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నికైన ఎం చంద్రకాంత్,వెంకటేష్ మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో ఉద్యమిస్తామని, రాబోయే రోజులలో మరిన్ని వినూత్న కార్యక్రమాలు తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో తిప్పికొడుతూ విద్యార్థిలందరినీ ఏకం చేస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కీర్తన ,నవదీప్ ,కృషి, నాయకులు శివ, సాయి, మధు తధితలు పాల్గొన్నారు.

## సిద్ధార్థ కాలనీ రోడ్డు సమస్య పరిష్కారం దిశగా అడుగులు



**పటాన్ చెరు. సెప్టెంబర్. 19 (నినాదం):** అమీన్పూర్ మున్సిపల్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి కి అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో గల సిద్ధార్థ కాలనీ రోడ్డు సమస్యతో పాటు ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వినతిపత్రానికి స్పందిం చిన ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి, అమీనాపూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డికి కాల్ చేసి కాలనీలలో గల సమస్యలపై వెంటనే పరిశీలన చేయాలని ఆదేశించారు. కమిషనర్ జ్యోతిరెడ్డి స్పందిస్తూ "త్వరలో పరిశీలనకు పంపిస్తాను" అని హామీ ఇచ్చారు. అలాగే చెరువు కట్ట వైపు రోడ్డుకు పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కాలనీ నాయకులు రాజేష్, షణ్ముఖ, రెయిన్బో మెడోస్ కాలనీ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ నగర్ కాలనీవాసులకు అండగా ఉంటా..

### బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, సెప్టెంబర్ 19 ( నినాదం) :** చర్లపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ కాలనీలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాప్రా చెరువు కట్ట తెగిపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలు పూర్తిగా నీటమునిగాయి. అధికారులు, సిబ్బందితో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. నీటమునిగిన బాధిత కుటుంబాలకు పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, అధికారులు, కాలనీ వాసులతో కలిసి కాలనీని సందర్శించి జె సి బి సహకారంతో నీటిని పక్కకు తరలించి నీటి నిలవను తగ్గించడం జరిగింది. విద్యుత్ అధికారులతో కరెంట్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని అన్ని విధాలుగా సహకారం అందిస్తామని కార్పొరేటర్ తెలిపారు.

## స్కాలర్షిప్ చెల్లించాలని ధర్నా




**వికారాబాద్, సెప్టెంబర్ 19(నినాదం):** పెండింగ్లో ఉన్న ఫీజు రీయాంబర్స్ మెంట్ మొత్తాన్ని వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చేస్తారో లో మహా ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వారిని పోలీసులు అడ్డుకొని ధర్నాను విచ్చిన్నం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరంలోపే రియాంబర్స్ మెంట్ నిధులన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చి నప్పటికి విద్యార్థులు రోడ్డెక్కిన నిరసనలు చేసే దుస్థితి తెచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలు నిర్వహించడానికి, మూసి సుంద రీకరణ కోసం, ఫోర్త్ సిటీ నిర్మించడం కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి పేదవర్గాల పిల్లలు చదువుకునే పథకమైన ఫీజు రియాంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయడానికి నిధులు ఉండకపోవడం విడ్డూరమని అన్నారు. రియాంబర్స్ మెంట్ రాకపోవడంతో ఉన్నత విద్యకు వెళ్లాలనుకున్న విద్యార్థులను కాలేజీల యాజమాన్యాలు ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ప్రభుత్వం వేసే బిక్ష కాదని అది విద్యార్థుల హక్కు తక్షణమే ప్రభుత్వం అరకొర కేటాయింపులు కాకుండా పూర్తి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జుబేర్, అజయ్ సర్ఫరాజ్, పర్వేజ్, సురేశ్, బాలు తరితలు పాల్గొనారు.

# మిల్లుటెంట్ పోషక విలువలపై అవగాహన






**అల్వాల్, సెప్టెంబర్ 19(నినాదం):** అల్వాల్లోని లయోలా డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో మహిళా సాధికారతకు తోడ్పడే లక్ష్యంతో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల వాటి పోషకాహారం అనే ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు శ్రీమతి సీతక్క, మల్కాజ్గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, న్యూట్రి హబ్ - ఐకార్-ఐఐఎంఆర్ సీఈఓ మరియు డైరెక్టర్ డా. జాన్సన్ స్టాండ్లీ గారు ముఖ్య అతిథులుగా హాజరై, తమ సందేశాలతో కార్యక్రమానికి విశేషంగా మేళవించారు.ఈ సందర్భంగా, మిల్లెట్ల పోషక విలువలపై అవగాహన పెంపుదల, ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతపై ప్రత్యేకంగా చర్చించబడింది. మిల్లెట్ ప్రదర్శన స్టాల్స్, అవగాహన సెషన్లు, మరియు మహిళా ఔత్సాహికుల అభివృద్ధిపై దృష్టి సారించిన ఈ వేడుక, విద్యార్థులు మరియు స్థానికుల నుండి విశేష స్పందన పొందింది. ఈ కార్యక్రమంలో లయోలా కాలేజ్ కరస్పాండెంట్ శ్రీ ఫ్రాన్సిస్ జేవియర్, వైస్ చైర్మన్ ఫాదర్ అమర్ రావు, ప్రిన్సిపల్ ఫాదర్ డాక్టర్ ఎన్.బి.బాబు, నిర్వాహకులు డాక్టర్ భవాని, అలాగే కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు, మిల్లెట్ స్టాల్స్ నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## కేఎం పాండు మెమోరియల్ ఒకేషనల్ కళాశాలకు వసతులు కల్పిస్తాం

### అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా (ఐఏఎస్)



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (నినాదం):** అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ఐఏఎస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శ్రీ కె ఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో 930 విద్యార్థిని, విద్యార్థులు చదువుతున్నారు అని తెలుసుకొని విద్యార్థులకు కావలసిన మరుగుదొడ్లు తాగునీటి వసతి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో స్పందించిన అడిషనల్ కలెక్టర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాలికల కోసం 9 మరుగుదొడ్లను , కళాశాలలో విద్యార్థులకు కావలసిన నీటి సౌకర్యం ఏర్పాట్లు చేయడంతో పాటు తాగునీటి కోసం శుద్ధమైన నీటిని అందించాలని సంకల్పంతో కళాశాలలో ఆరో వాటర్ ప్లాంట్ ను వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మా కళాశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థుల కోసం విలువైన వాగ్దానాలు చేసిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ఐఏఎస్ కు మేడ్చల్ మల్కాజ్గిరి డి ఐ ఈ ఓ కిషన్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన చీరలు పంపిణీ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహ కాల్ప లో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ( రాధ) నిర్వహించిన 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి కార్మిక, గనుల శాఖామంత్రి డా గడ్డం వివేక్ వెంకట స్వామి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్%డ%డైమండ్ అధినేత పల బట్ల ఆనంద్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు. నల్లమల్లి ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి సమకూర్చిన 1000 చీరలను మంత్రి వివేక్ వెంకటస్వామి తన చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి 5000 రూ . స్కాలర్ షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి, అరుణ , రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**కోరుట్ల, సెప్టెంబర్19(నినాదం):** మెట్రో పాలిటన్ సిటీ క్రిమినల్ కోర్టులో, నాగర్ కర్నూలు కోర్టు ఆవరణలో న్యాయవాదులపై దాడిని నిరసిస్తూ శుక్రవారం కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. చట్టానికి,కోర్టుకు, కక్షీదారులకు న్యాయవాది వారధిగా విధులు నిర్వహిస్తుంటారని, అలాంటి న్యాయవాదులపైన భౌతిక దాడికి పాల్పడటం అనేది చట్ట రిత్యా నేరమన్నారు. భవిష్యత్ లో ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే కఠినంగా వ్యవహరి స్తామని హెచ్చరించారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం అమలు లోనికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఉపాధ్యకులు కస్తూరి రమేష్, సీనియర్ ఈసి సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనె సదానంద నేత, తన్నీరు శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, రాజశేఖర్, సుతారి నవీన్, వివేక్, ఉమ, అనిల్, రాము, న్యాయవాదులు పాల్గొన్నారు.

### యువత స్వయం ఉపాధి వైపు పయనించడం
## అభినందనీయం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, సెప్టెంబర్ 19 (నినాదం) :** యువత స్వయం ఉపాధి వైపు పయనించడం అభినందనీ యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మెన్స్ వేర్ ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా స్వయం ఉపాధి మార్గం వైపు దృష్టి సారించడం గొప్ప విషయమన్నారు. స్వయం ఉపాధికి కృషి చేసే యువతకు ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా కల్పించారు.

## స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న మున్సిపల్ అధికారులు సిబ్బంది

**చెరువు కట్టపై పేరుకుపోయిన గడ్డి, ప్లాస్టిక్ తొలగింపు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం) :** గత రెండు రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్రజలకు అవగాహన, మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తను తొలగింపు కార్యక్రమం నిర్వహించగా మూడో రోజు శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని నాయిని చెరువు కట్టపై ప్లాస్టిక్, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ నేను స్వచ్ఛత వైపు అంటూ నాయిని చెరువు ప్రాంతంలో ప్లాస్టిక్ తొలగించామని, గడ్డిని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు ప్రజలు, యువకులు చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత వైపు అడుగులు వేసే సమయం ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, జునియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ అనిల్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందం, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ తో పాటు బిల్ కలెక్టర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

### దమ్మున్న నాయకుడు కేసీఆర్ : బీఆర్ఎస్ నేత లక్ష్మీనరసింహారావు




**వేములవాడ, సెప్టెంబరు 19 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దమ్మున్న నాయకుడు అని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ నియోజక వర్గంలోని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కార్యక ర్తలే బలమన్నారు. అబద్దాల పునాదితో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించాలని కోరారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, నాయకులు రామ్ మోహన్ రావు, రాఘవరెడ్డి, మల్యాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై బీసీ సంఘాల నేతల ఫిర్యాదు



**వేములవాడ, సెప్టెంబర్ 19 (నినాదం) :** ప్రజా పాలన దినోత్సవం రోజున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను అవమా నించేలా వ్యవహరిం చిన జిల్లా కలెక్టర్ పై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిసి సంఘాల నేతలు శుక్రవారం వేముల వాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు పొలాస నరేందర్, నేరెళ్ల తిరుమల గౌడ్ లు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 17 న నిర్వహించిన ప్రజా పాలనా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ప్రోటోకాల్ ఉల్లఘించి బిసి బిడ్డ అయిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను అవమానించేలా వ్యవహరించారని అన్నారు. అంతేగాక జాతీయ గీతాలాపన సమయంలో పెద్దగా సైరన్ వేసుకుని వచ్చిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, బొజ్జ కనకయ్య, కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు గౌడ్, నందిపేట సుదర్శన్ యాదవ్, సాగరం వెంకటస్వామి, ఇప్పపూల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థులకు శిక్ష పడేలా సమన్వయంతో కృషి చేయాలి

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్**



**కరీంనగర్, సెప్టెంబర్, 19(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగం పనితీరును సమీక్షిం చేందుకు జిల్లా ప్రాసిక్యూ షన్ రివ్యూ కమిటీ సమ న్వయ సమావేశం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించబడింది. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నాడు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలని పిలుపుని చ్చారు. నూతన చట్టాలకనుగుణంగా నేరాలకు శిక్షలు పడేలా సాంకేతికతను వినియోగించుకోవాల ని ఆయన సూచించారు. నేరం చేస్తే నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. లోక్ అదాలత్‌లో 3130 కేసుల పరిష్కారం. ఈ నెల 13న జరిగిన లోక్ అదాలత్‌లో 3130 కేసులను పరిష్కరించినందుకు అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిష నర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ డి శరత్ , అడిషనల్ పీపీ మరియు పీపీ లు జి లక్ష్మణ్ , రంజిత్ కుమార్ , వీరాస్వా మి లతో పాటు ఏసీపీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ తిరుమల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన మినీ సరస్ ఫెయిర్ ఎగ్జిబిషన్

**స్టాల్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**ఎగ్జిబిషన్‌లో పాల్గొనడం మధురానుభూతి**
**పల్లవి స్వశక్తి సంఘం సభ్యులు అభేదాభాను**





**జమ్మికుంట,సెప్టెంబర్19(నినాదం):** కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మినీ సరస్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు కరీంనగర్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంచాలకులు తెలిపారు. ఈ నెల 12నుండి 18వరకు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల అమ్మకాలకు అవకాశం కల్పించారు. ఈ ఎగ్జిబిషన్ లో 32 స్టాల్స్ కి అవకాశం కల్పించారు. ఈ ఎగ్జిబిషన్ కీ కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించి వారిని అభినందించారు. ఎగ్జిబిషన్ పాల్గొన్న మహిళలకి వారం రోజులపాటు ఉండటానికి వసతి సౌకర్యం కల్పించారు... జమ్మికుంట మున్సిపాలిటీ నుండి పల్లవి స్వశక్తి సంఘం సభ్యులు అబెదా భాను,శిరీష, మదర్ థెరిస్సా స్వశక్తి సంఘం సభ్యులు పద్మ పాల్గొన్నారు.. పల్లవి స్వశక్తి సంఘం సభ్యులు అబెదా భాను మాట్లాడుతూ... కరీంనగర్ మినీ సరస్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో జమ్మికుంట నుండి తమకు అవకాశం కల్పించిన మున్సిపల్ కమిషనర్ కి, మెప్మా అధికారులకి, కరీంనగర్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంచాలకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న మహిళలకు కరీంనగర్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రశంస పత్రాలు అందించారు..

**ఎగ్జిబిషన్ లో పాల్గొనడం ఒక మధురానుభూతి..**
**స్వశక్తి సంఘం సభ్యురాలు అబేదాబాను..**

కరీంనగర్లో నిర్వహించిన సరస్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో వారం రోజులపాటు పాల్గొని మేము తయారు చేసిన ఎంబ్రాయిడరీ వర్క్ కు సంబంధించిన సారీస్ బ్లౌజులను ప్రదర్శించి అమ్మడం ఒక గొప్ప అనుభూతి కలిగించిందని పల్లవి స్వశక్తి సంఘం సభ్యులు అబేధాభాను తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మావద్ద స్వశక్తితో కష్టపడి ఎంతో మంది మహిళలు తమ నైపుణ్యాన్ని ఉపయోగించి తయారుచేసిన వస్త్రాలను ఎగ్జిబిషన్ లో పెట్టడం ఈ ఎగ్జిబిషన్కు జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ స్థాయి మహిళలు రావడం వారి చేత ప్రశంసలు పొందడం సంతోషంగా ఉందని ఇది జీవితంలో మర్చిపోలేని ఒక అనుభూతి అని ఆమె పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అధికారులు ఇచ్చిన ప్రోత్సాహం మాలో మరింత ఆత్మస్థైర్యాన్ని పెంచాయని వారు పేర్కొన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ నుండి పల్లవి స్వస్తి సంఘం సభ్యులు అబేదాబాను శిరీష మదర్ తెరిసా సొసైటీ సభ్యులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ బతుకమ్మ వేడుకల్లో సందడి చేసిన సినీ హీరో శ్రీకాంత్



**కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని ప్రకృతిని ఆరాధించేటువంటి గొప్ప పండుగని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ , అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సందడిగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత ఉన్నదని మహిళలకు చాలా విశిష్టమైనదని తెలిపారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పండుగలను వైభవంగా నిర్వహించుకోవాలని తెలుపుతూ, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించాలని గుర్తు చేశారు. కష్టపడే వారికి విజయం ఎల్లప్పుడూ వెంబడి ఉంటుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అందిస్తున్నటువంటి విద్యా విధానం ఆదర్శనీయమైనదని ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి యొక్క ధృఢ సంకల్పం ఆదర్శనీయమని కొనియాడుతూ వారి సారథ్యంలో విద్యాసంస్థలు దిగ్విజయంగా కొనసాగడమే కాకుండా విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందజేస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. కరీంనగర్లో నిర్వహిస్తున్న తన చిత్ర షూటింగ్లో భాగంగా ఈ పాఠశాలకు రావడం చాలా గర్వకారణం అని చెప్పారు. ప్రతి వృత్తిలో కష్టం ఉంటుందని ఆ కష్టం అనుభవించిన వారికి విజయం తప్పనిసరిగా వరిస్తుందని చెప్పారు. కార్యక్రమ నిర్వహకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అల్ఫోర్స్ లో సంస్కృతి సంప్రదాయం పాటించడం ఒక గొప్ప ఆనవాయితి ఆ ఆనవాయితిని ఈ సంవత్సరం కూడా బతుకమ్మ పండుగ ద్వారా మరోసారి పాటించడం జరిగినదని తెలుపుతూ, సినీ రంగంలో అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చురగొన్నటువంటి గొప్ప హీరో శ్రీకాంత్ ప్రముఖంగా పాత్రలు చాలా విభిన్నంగా ఉంటాయని ప్రశంసించారు. ప్రతిష్టాత్మక అవార్డ్స్ పొందిన వారు భవిష్యత్తులో మరిన్ని అద్భుత సినిమాలు తీయాలని సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ చిత్రాన్ని సైతం విజయవంతం చేయాలని కోరారు. ప్రాంగణానికి విచ్చేసినటువంటి వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు నాగేశ్వర్ రెడ్డి , నిర్మాతలు ఏం.చందు , ఎన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన శ్రీకాంత్ ను విద్యార్థులు ఆప్యాయతగా కలిసి వారి యొక్క అభిమానాన్ని చాటడమే కాకుండా వారితో సెల్ఫీలు దిగి ప్రాంగణాన్ని మరింత సందడిగా చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా ముందస్తు
## బతుకమ్మ సంబురాలు



**వెల్గటూర్,సెప్టెంబర్19(నినాదం) :** వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూరిభ గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారుఈ సంబరాల్లో ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన పండగల సంస్కృతీ,సంబరాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని,బతుకమ్మ సంబరాల ప్రముఖ్యతను విద్యా ర్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పాఠశాలకు సంబందించిన పలు సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి అనుమాలా మంజుల,బీసీసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఎంపిడిఓ కృపాకర్, ఎస్సై ఉమా సాగర్ ఆర్.ఐ రాజేశ్వరి,స్కూల్ ఇంచార్జి జ్యోతి, పాఠశాల సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### సుడా చైర్మన్‌కు కలిసిన అంగారిక టౌన్ షిప్ అసోసియేషన్ ప్రతినిధులు

**అభివృద్ధి పరచుతాం అని భరోసా ఇచ్చిన సు సుడా చైర్మన్**

**కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం):** తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీ లోని అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన మొత్తం దాదాపు 150 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం వాడుకుందని కనీస సదుపాయాలు కల్పించాలన్న సోయి కూడా వాళ్లకు లేదని సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పెద్దలతో అధికారులతో మాట్లాడి సుడా చైర్మన్ గా శాయశక్తులా కృషి చేస్తున్నానని రెండు కోట్లతో అంతర్గత రోడ్లు ఫార్మేషన్ చేశామని 20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామనీ అప్పుడు అమ్మగా మిగిలిన 32 ప్లాట్లను విక్రయించి వచ్చిన రూపాయలతో అయినా అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ ద్వారా హౌసింగ్ డిపార్ట్మెంట్ అనుమతి కోరామని నరేందర్ రెడ్డి తెలిపారు.



## న్యాయవాదుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తేవాలి

**35బీఎన్ఎస్ సెక్షన్‌ను సవరించాలి..**
**స్టేషన్ బెల్ రద్దు చేయాలి**
**న్యాయవాది జే కిరణ్ కుమార్**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 19 (నినాదం) :** న్యాయవాదుల కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని అందుకోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని న్యాయవాది కిరణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి కోర్టులో భోగ అనిల్ కుమార్ అనే న్యాయవాదిపై దాడికి నిరసనగా హుస్నాబాద్ న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి కోర్టు ఎదట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆస్తుల, వారి హక్కుల రక్షణ కోసం పోరాడే న్యాయవాదులపై దాడులు చేయడం హేమమైన చర్య దీనిని ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని అన్నారు. న్యాయ వ్యవస్థలో కేసుకు సంబంధించి బలమైన ఆధారాలు ఉంటేనే గెలుస్తారు అన్నారు. దానిని సాకుగా చూపి న్యాయవాదులపై దాడి చేయడం దారుణం అన్నారు. నేరస్తుల్లో మార్పు రావాలన్న నేరం చేయాలన్న ఆలోచన ఉంటే అలాంటి వారికి జైలుకు సరైనది అని అన్నారు. అందుకు స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడు సంవత్సరాల లోపున ఉన్న శిక్షలకు బెయిల్ ఇచ్చేఅధికారం కోర్టులకు ఇవ్వాలని అన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 35 బి ఎన్ ఎస్ ఎస్ ను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కన్నుజ్ రామకృష్ణ జూన్లాల్ నాయక్ కొత్తపల్లి దేవేందర్ ఆకుపత్తిని బాలకిషన్ జేరిపోతుల రవీందర్ గాలి పల్లి రఘువీర్ జల జ్యోతి కుమార్ కొంకట శ్రీనివాస్ దీకొండ ప్రవీణ్ కుమార్ చింతకింది భాస్కర్ ఏల సూర్యప్రకాశ్ రెడ్డి జగత్ పాల్ అజయ్ బత్తుల అరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మార్కెట్ యార్డ్‌లో క్రయవిక్రయాలు బాగున్నాయి

**మార్కెట్ యార్డ్ ను సందర్శించిన జమ్మికుంట పాలకవర్గం**
**ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు**
**జమ్మికుంట ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న**



**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం) :** జమ్మికుంట మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు మిర్చి మార్కెట్ యార్డు ను శుక్రవారం సందర్శించారు. ఉత్తర తెలంగాణలోనే రెండోవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన జమ్మికుంట మార్కెట్ నుండి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గత ఐదు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ మార్కెట్ యార్డులను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి లావాదేవీలను పరిశీలించడానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం బయలుదేరి వెళ్లారు. అందులో భాగంగా శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అతిపెద్ద మిర్చి మార్కెట్ అయినా గుంటూరు మార్కెట్ ను పాలకవర్గం సందర్శించారు. ఈ సందర్భంగా జమ్మికుంట ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని గుంటూరు మార్కెట్ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ చంద్రకళ, తృతీయ శ్రేణి కార్యదర్శి శ్రీకాంత్ సాదరంగా ఆహ్వానించి మార్కెట్లో జరిగే క్రయ విక్రయాల గురించి పూర్తిగా అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. అనంతరం మార్కెట్ లో ఉన్న హమాలీ లు వారికి ఉండే సదుపాయాల గురించి తెలుసుకున్నట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ స్వప్న జమ్మికుంట మార్కెట్ కమిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రయవిక్రయాలు సాఫీగా సాగేలా ఏర్పాట్లు చేయాలని బతుకమ్మ దసరా పండుగ వస్తున్న సందర్భంగా మార్కెట్కు ఎక్కువ మొత్తంలో పత్తి వచ్చే అవకాశం ఉంటుందని రైతులకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్ గడ్డం దీక్షిత్ మానుపాటి సూర్య శ్రీపతి రెడ్డి సదానందం శ్రీనివాస్ సునీల్ సతీష్ రాజేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి రషీద్ భాష శ్రీకాంత్ రెడ్డి తిరుపతి దొడ్డే శామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత డ్రైన్స్ మరమ్మతులు చేయాలి : మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం) :** నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతితక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడంవల్ల డ్రైన్ కెపాసిటీ సరిపోక పాతగ కట్టిన డ్రెయిన్లు 15, 20 సంవత్సరాల క్రితం కట్టిన డ్రైన్స్ చాలాచోట్ల డ్యామేజ్ కావడం జరిగిందని వాటిని మరమ్మతులు చేసి ఇంకా ముందు డ్యామేజ్ కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ పక్షాన మాజీ మేయర్ వై.సునీల్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరంలో కొత్తగా కట్టినటువంటి డ్రైన్స్ ఎలాంటి ఇబ్బందీ లేకపోయినా పాత డ్రైన్స్ చాలా ప్రాంతాల్లో గత రెండేళ్ల క్రితం కురిసిన, ఇటీవల కాలంలో గత నెలనుంచి కురుస్తున్న వర్షాల వల్ల పాత డ్రైన్స్ చాలాచోట్లా డ్యామేజీ కావడం జరిగిందన్నారు. వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇదేకాకుండా శుక్రవారం రోజున 53వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో మాజీ కార్పొరేటర్ టి.చంద్రమౌళి, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి అపూర్వ కాలేజ్ సమీపంలో డ్యామేజ్ అయిన డ్రైను పరిశీలించడం జరిగింది. 24 సంవత్సరాల కిందట కట్టిన పెద్దమోరి ఇప్పుడు వచ్చిన వర్షాలు, స్టాం వాటర్ వల్ల డ్రైన్ లోపలి వాల్ కూలిపోవడం వలన టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కలెక్టర్ ఆఫీస్, అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్ దాద్దిలమ్మ కుంట వరకు ప్రజలకు ప్రమాదక పరిస్థితి వున్నదని తెలిపారు. ఈ మార్గంలో స్కూల్స్, కాలేజీలు, హెూటల్స్ ఉండడం వలన చాలా రద్దీగా ఉన్నందున ఎవరైనా పడితే మృతిచెందే అవకాశం ఉంటుంది. కావున ఈ సమస్యను సీరియస్ గా తీసుకొని ఈ డ్రైన్ ను రిపేరు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు చెప్పడం జరిగిందని, వారు త్వరలోనే పనులు ప్రారంభింప చేసి 15 రోజులలో పని కంప్లీట్ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందిని పేర్కొన్నారు. ప్రజలు ప్రాణాలు పోతే తిరిగి వచ్చేవి కావు ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ఒకసారి మాత్రమే కాశ్మీర్ గడ్డ ఎంఆర్ గార్డెన్ దగ్గర ఒక చిన్నపాప డ్రైన్ లో కొట్టుకుపోయి మృతి చెందిన సందర్భం చూసినం తప్పితే ఇంతవరకు ఎప్పుడు కరీంనగర్ నగరంలో భారీ వర్షాలకు డ్రైన్ లో కొట్టుకపోయి చనిపోయిన సందర్భాలు లేవు. ఇది మెయిన్ రోడ్డుపైన ఉండి ప్రమాదకరంగా ఉంది కాబట్టి దీనిని రిపేరు చేసి డ్రైన్ ను పునరుద్ధరించి దానిపైన స్లాబ్ వేసినట్లయితే ప్రజలకు సౌకర్యంగా, ప్రమాదం లేకుండా ఉంటది కాబట్టి పూర్తిచేయాలని కోరుతున్నామని చెప్పారు. స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వరదల కారణంగా జరిగిన ఫ్లడ్ డ్యామేజ్ కింద రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కలెక్టర్ కి వచ్చిన నిధుల కింద పనులు చేయించాలని డిమాండ్ చేశారు. కొత్తగా కట్టిన డ్రైన్ల వల్ల ఎక్కడ కూడా ప్రాబ్లం రాలేదు కానీ పాతగా కట్టిన వాటికీ కెపాసిటీ సరిపోకపోవడం వలన వాటర్ ఫోర్స్ కూడా ఎక్కువగా రావడం వలన ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఈ సమస్యను పరిశీలించి డ్రైను పునరుద్ధరించాలని కోరారు. ఈ మార్గంగుండా రాకపోకల సమయంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది, ఆందోళన పడుతున్నారు ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మత్తు కార్యక్రమాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందులో మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### పోషణ మాసం" ఉత్సవాలను

# వినూత్నంగా నిర్వహించాలి



**-ఇలా త్రిపాఠి**

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 19(నినాదం):** "పోషణ మాసం" ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ స్థాయిలలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, పిల్లల లో లావు(ఒబేసిటీ) ఎక్కువ బరువును తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించడం,పిల్లలకు పోషణ ఆహారంలో మగవారిని భాగస్వామ్యం చేయడం, స్థానిక వంటకాలను ప్రోత్సహించడం, పిల్లలు ఆడుకునేందుకు స్థానికంగా దొరికే చెక్క బొమ్మలు, కర్ర బొమ్మలు, మట్టితో తయారు చేసిన బొమ్మల వాడకం, వినియోగం, పౌష్టికాహార మిషన్ కింద వందరోజుల ప్రణాళికను రూపొందించడం, యోగ చేయడం, రక్తహీనత తగ్గించడం, గ్రామ ,వార్డు సభల నిర్వహణ, కిచెన్ గార్డెన్ల పెంపకం, కూరగాయల పెంపకం, పోషణ వాటికల నిర్మాణం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్, తాగునీరు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు, వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్డిఏ, వ్యవసాయ, రెవెన్యూ, హార్టికల్చర్, ఆర్డబ్ల్యూఎస్, స్వయం సహాయక మహిళా సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ, మున్సిపాలిటీలు భాగస్వామ్యం కానున్నాయి. గత సంవత్సరం జిల్లాలోని దేవరకొండ తో పాటు, వివిధ ప్రాంతాలలో పోషణ మాసాన్ని వినూత్నంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం సైతం పోషణ మాసం కింద వినూత్న కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేకించి సిడిపివోలు అంగన్వాడీలలో కిచెన్ గార్డెన్ ల పెంపకంపై దృష్టి సారించాలని, సొంత భవనాలు ఉన్న 625 అంగన్వాడీ కేంద్రాలలో కనీసం 425 కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంచాలని, ఇందుకు అవసరమైన మొక్కలను స్థానిక ఏపీఎంల ద్వారా తీసుకోవాలని, అవసరమైతే విత్తనాలను సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రహరీలు లేని అంగన్వాడీలకు బయో కంచె ఏర్పాటు చేయాలన్నారు. పోషణ వాటికలను పెంచాలని, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాల కై స్థలాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో సిడిపివోలు ఒక రోజు పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామైక్య సంఘాల సమావేశాలలో ఇతర శాఖల తో పాటు, ఐసిడిఎస్, అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ,అన్ని అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్లు ఉండాలని సూచించారు.నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ .జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి,సిడిపివోలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

### వంగమర్తి ఇసుక రీచ్

# ఇందిరమ్మ ఇండ్ల పనులకే ఉపయోగించాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 19( నినాదం) :** వంగమర్తి ఇసుక రీచ్‌లో పూడిక ద్వారా తీసిన 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇతర అభివృద్ధి పనులకు వినియోగించుకునేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించింది.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత మే నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో వంగమర్తి ముంపు ప్రాంతంలో సుమారు 8 లక్షలు ఇసుకను పూడిక తీత ద్వారా తీసుకొని ఇరిగేషన్ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇవ్వడం జరి గింది. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టు లకు ఈ ఇసుకను ఇప్పటివరకు వినియోగించుకోనందున దాన్ని సద్వినియోగం చేసుకునే విషయమై కమిటీ చర్చించి ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రాష్ట్రంతో పాటు, జిల్లాలో మౌలిక సదుపా యాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుంది .ఈ ఇసుకను టీజీ ఎండీసీకి బదలాయించడం ద్వారా టీజీఎండిసి నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, సాండ్ బజార్ కు కేటాయించేలా తీర్మానించారు. దీంతోపాటు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్ ల ను గుర్తించి వాటి ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఇచ్చేందుకు సమావేశం చర్చించింది. బ్రాహ్మణపల్లి తాండ, వావిల్ కోల్ రీచుల నుండి డిండి, చందంపేట, పెద్దవూర, పీఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరాకు తీర్మానించింది. కనగల్ మండలం ఎం. గౌరారం నుండి అనుముల, గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, కనగల్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనిచ్చేందుకు నిర్ణయించింది. వంగమర్తి ,చిత్తలూరు మూసి ఎగువ ప్రాంతం నుండి తీసిన ఇసుకను కేతేపల్లి ,కట్టంగూర్, నకిరేకల్ , మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనివ్వాలని నిర్ణయించారు. తాటికల్‌లో గత ఫిబ్రవరిలోనే ఏర్పాటుచేసిన ఇసుకరీచ్ నుండి తక్షణమే ఇసుకను సరఫరా చేసేందుకు రెవెన్యూ, పోలీస్ ,మైన్స్ శాఖ సహకారంతో ఇసుకను సరఫరాలు చేసేందుకుగాను సమావేశం అంగీకరించింది. చిట్యాల లో ఉన్న ఇసుక కొరతను తీర్చేందుకు వెంటనే అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకునేలా సమావేశం ఆమోదించింది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైన్స్ ఏ డి శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, గ్రౌండ్ వాటర్, టి జి ఎం డి సి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# ఆచార్య ఎస్వీ రామారావు సేవలు చిరస్మరణీయం

**-మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) :** ఆచార్య ఎస్.వి.రామారావు చేసిన తెలుగు సాహిత్య సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు.శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీనగర్ చిత్ర లేఅవుట్ లోని బాలాజీ రెసిడెన్సీ కి మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలానికి చెందిన ఎస్.వి.రామారావు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా, తెలుగు శాఖాధిపతిగా, డీన్ గా ఎన్నో సేవలందించారని అన్నారు. ఆచార్యునిగా, పరిశోధకుడిగా, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన ఆచార్య ఎస్వీ రామా రావు మృతి ఎంతో బాధాకరమని అన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఆయన తీర్చిదిద్దారని, వీరి పరిశోధన గ్రంథం సాహిత్య లోకంలో పేరెన్నిక గన్నదని చెప్పారు.తెలుగు సాహిత్య చరిత్రను రాసి మన ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని, ఎన్నో విలువైన గ్రంథా లను రచించి తెలంగాణ ప్రాంతానికి ఎంతో గౌరవాన్ని సంపాదించి పెట్టారని అన్నారు.మాజీ మంత్రి వెంట బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర సభ్యులు గోపాల శర్మ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

### విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలపై మక్కువ చూపించాలి



డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 19 (నినాదం న్యూస్) మహుహుబాద్ జిల్లా మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో 65వ ఎస్ జి ఎఫ్ ఐ మరిపెడ మండల స్థాయి లో వివిధ క్రీడల ఎంపికలు, పాఠశాల వ్యాయామ ఉ పాధ్యాయురాలు రాజకుమారి నిర్వహణలో జరిగాయి. వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను జోనల్ స్థాయికి పంపించడం జరిగింది.వారికి జోనల్ స్థాయి క్రీడలు దసరా సెలవుల అనం తరం నిర్వహిస్తారు.విద్యార్థి దశలోనే చదువుతోపాటుగా క్రీడలో కూడా మక్కువ చూపిస్తే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని వ్యాయామ ఉపాధ్యా యరాలు రాజకు మారి అన్నారు. విద్యార్థులు ఆటను కష్టంతో కాకుండా ఇష్టపడి ఆడితే ఏదైనా సాధించవ చ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్,టీచర్ జనార్దనా చారీ, మండ లంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయు లు,పలు పాఠశాలలకు చెందిన టువంటి క్రీడాకారులు పాల్గొన్నారు.

# చెట్లు ఎదిగినట్లే మనుషులు కూడా ఎదగాలి





**-ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్**

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) చెట్లు ఎదిగినట్లే మనుషులు కూడా ఎదగాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. శుక్రవారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ ప్రోగ్రాంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్‌లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సర్వైవర్స్ కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వైవర్స్ చేత చెట్లను నాటించి నీరు పోయించారు.ఈ సందర్భంగా చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, చెట్లు ఎలా పెరుగుతాయో మనం కూడా అలాగే ఎదగాలని ఆమె కోరారు. ప్రపంచవ్యాప్తంగా చిన్న పిల్లలకు బాల్య వివాహాలు చేయడంతో ఎన్నో అనర్థాలు వారికి ఎదురవుతున్నాయని, దీంతోపాటు బాలికలు విద్యా హక్కును కోల్పోతున్నారని పేర్కొన్నారు.చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల గృహ హింసకు గురికావడం, గర్భం ధరించినప్పుడు శరీరం ఇంకా అభివృద్ధి చెందక శిశువు, తల్లి ప్రాణాలకు ప్రమాదాలు సంభవించడం చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. బాల్యవివాహాలతో చిన్నారుల భవిష్యత్తు నాశనం అవుతుందని, దేనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సర్వైవర్స్ మాట్లాడుతూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఆర్డీఎస్ చేపట్టే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంతో పాటు ప్రజల్లో చైతన్యం వస్తుందని చెప్పారు. అనంతరం సర్వైవర్స్ కు మెమొంటోలు అందజేసి బాల్య వివాహాలకు వ్యతిరే కంగా వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సిఏ కవిత, డి ఎల్ ఎస్ ఏ కౌన్సిలర్ కృష్ణయ్య, ఐఎల్పి స్టాఫ్ శ్రీలక్ష్మి, జ్యోతి, వనపర్తి జిల్లా ఏ టు జె ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎడ్విన్ థామస్, సోషల్ మొబిలైజర్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

### జంతుశాస్త్ర విభాగంలో విస్తృతోపన్యాసం

**-అసిస్టెంట్ ప్రొఫెసర్ కెప్టెన్ డాక్టర్ సతీష్‌కుమార్**



**వరంగల్ సెప్టెంబర్ 19 (నినాదం న్యూస్ ) :** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగంలో విస్తృతోపన్యాసం నిర్వహించారు. వరంగల్ సీకేఎం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు " కాన్సెప్ట్ అండ్ స్కోప్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీ" అనే అంశంపై విద్యార్థులతో చర్చించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కూలంకుశంగా ఉదాహరణలతో వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ని వాడుతూ బయోటెక్నాలజీలో వస్తున్న మార్పులను విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విశ్లేషణ చేశారు. జువాలజీ విభాగం ఇన్చార్జి డాక్టర్ గ్లోరీ తెలియజేస్తూ విద్యార్థులు ఇలాంటి విషయాల పట్ల మరింత జ్ఞానాన్ని పొందుతారని కళాశాలకు వచ్చి సమయానికి కేటాయించినందుకు సతీష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. అలాగే ఎన్ సీసి విద్యార్థులను ఉద్దేశించి కెప్టెన్ సతీష్ క్యారియర్ ఆపర్చునిటీస్ అనే అంశంపై ఎన్ సీసి క్యాడెట్స్ కు అవగాహన కల్పించారు. ఎన్సిసి బి సర్టిఫికెట్ మరియు సి సర్టిఫికెట్ పొందడం వలన వాటి యొక్క ఉపయోగం గురించి ఎన్ సీసిలో చేరడం వల్ల దేశభక్తి , సామాజిక స్పృహ కలిగి ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ , కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ మల్లం నవీన్, రాంబాబు, రాజీర్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్ సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

### స్వచ్ఛతే సేవలో ప్రతి ఒక్కరూ

# భాగస్వాములవ్వాలి

**-డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నల్లబెల్లి సెప్టెంబర్ 19(నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సేవా పక్షంలో భాగంగా నల్లబెల్లి మండలం 75వ బూత్ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత,పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి పునాది, ప్రజలందరూ స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగస్వాము లవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ అభివృద్ధి దిశగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలు దేశానికి గౌరవాన్ని తెచ్చాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు తడుక వినయ్, ప్రధాన కార్యదర్శులు ఈర్ల నాగరాజు, గుగులోతు తిరుపతి, ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ, ఇతర నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

### పొన్నం అనూప్ జన్మదిన వేడుకలు



**ఎల్కతుర్తి. సెప్టెంబర్19(నినాదం న్యూస్):** కాంగ్రెస్ యువ నాయకుడు పొన్నం అనూప్ జన్మదిన వేడుకులు ఎల్కతుర్తి జంక్షన్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివారెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ, పొన్నం అనూప్ నిరాడంబరత, నమ్మిన వారికీ అండగా నిలబడే వ్యక్తిత్వం, ప్రజా సేవ లో వారి అంకిత భావం, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పొన్నం అనూప్ వ్యక్తిత్వం యువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణి చేయడం చేశారు.హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



**నూతనకల్ సెప్టెంబర్ 19(నినాదం):** క్రీడలు ఆడడం ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ అండర్ 14,17 బాలిక,బాలుర ఎస్జిఎఫ్ ఖోఖో క్రీడ ఉత్సవాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రతి ఒక్కరు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు.క్రీడల వలన మానసిక ఉల్లాసం,శరీరక దృఢత్వం ఏర్పడుతుందని తెలిపారు.నేడు క్రీడల్లో గ్రామీణ ప్రాంతం నుండి క్రీడకారులు జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్,ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఎంఈఓ రాములు నాయక్, అక్షర ఫౌండేషన్ చైర్మన్ నాగయ్య,వివిధ పాఠశాల పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

### భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 17 (నినాదం):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువిన్ కుమార్ అన్నారు. స్వచ్ఛతయె సేవ - 2025 (స్వచోత్సవం) లో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు స్వచ్ఛ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (క్యూ. సీ) డా. రాఘవేంద్ర సింగ్, సీనియర్ అధికారులు కేఎన్కే ప్రసాద్ , బిల్లా శ్రీనివాసరావు, సజిత్, రాము మరియు నిర్వాహకులు సతీష్ రెడ్డి

### బీజేపీ మండల మోర్చా అధ్యక్షుల నియామకం







**మహాముత్తారం, సెప్టెంబర్ 19 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల మోర్చా అధ్యక్షుల నియామకం బీజేపీ చేపట్టారు. మహాముత్తారం మండల కమిటీ ఎన్నిక సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, నియోజక వర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల మోర్చా అధ్యక్షులను నియమించారు.యువ మోర్చా మండల అధ్యక్షులుగా అజ్మీరా నవీన్ నాయక్, మహిళ మోర్చా మండల అధ్యక్షులుగా పులి సే కవిత, కిషాన్ మోర్చా మండల అధ్యక్షులుగా ము త్యాల రాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా తోట దేవేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్య క్షులుగా మంద సారయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా బొ చ్చు రమేష్ లను నియమించారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మల్హర్ సెప్టెంబర్ 19 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామంలో శుక్రవారం పంతకాని వెంకటి, దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని అతని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించి మరియు ఇటీవల రుద్రవేణి రాజయ్య, మరణించగ అతని యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, ఈ కార్యక్రమంలో మలహర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి , మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, ఎడ్లపల్లి గ్రామ. కమిటీ అధ్యక్షుడు వెంకట్ రాజు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, మాజీ ఉప సర్పంచ్ లు రాజేశ్వర్ రావు,ఇండ్ల మహేందర్,మాజీ వార్డు సభ్యులు అక్కినవేని శ్రీనివాస్, గుర్రం మల్లేష్, నాయకులు తోకల సమ్మయ్య, మంథని బుచ్చయ్య, అక్కినవేని లక్ష్మయ్య,చేనవేని తిరుపతి, పంథాకని సురేష్, బయ్యా పోతరాజు, తోట రాజయ్య, గంధము రవి, శ్రీదర్, శివ సారయ్య, కుక్కల రాజబాబు,బోడ సది, చంటి దేవేందర్, పంథాకాని దేవేందర్ మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# భూమి తల్లిని కాపాడుకుందాం

**- ఔషధ మొక్కలను విరివిగా పెంచుదాం**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 19(నినాదం న్యూస్):** చెట్లను పెంచుతూ,ప్లాస్టిక్ ను నివారిస్తూ,పర్యావరణాన్ని కాపాడు కోవాలని,ఔషధ మొక్కలను విరివిగా పెంచాలని, భూమాతను కాపాడుకోవాలని యస్సీఈఆర్టీ పాఠ్యపుస్తక రచయిత, మరియు సిజిఆర్ స్టేట్ కో ఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు.స్థానిక మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు అనంతరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్ క్రింద ఔషధ మొక్కలు నాటుట, వర్మి కంపోస్ట్ పిట్,ఇంకుడు గుంత, నిర్వహించటం జరిగింది. వినూత్నంగా 6,7,8 తరగతుల విద్యార్థినుల చేత ప్రారంభ కార్యక్రమాలు నిర్వహింప చేసి విద్యార్థులందరి చేత భూ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంను తగ్గించాలని, వీలైనంత వరకు చేతి సంచులు వినియోగించాలని,తడి చెత్తను వర్మికంపోస్ట్ గా మార్చు చేసి వినియోగించుకోవాలన్నారు.విద్యార్థుల చేత ప్రత్యేక పద్ధతిలో ఇరవై డిక్క- రకాల ఔషధ మొక్కలు నాటించారు. ఈ మొక్కలు పరిరక్షించే బాధ్యత ఉపాధ్యా యులు, విద్యార్థులు తీసుకోవాలని అన్నారు. ఇంకుడు గుంతలను గ్రామంలో ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.తర్వాత వృక్షపూజ నిర్వహించి,ఔషధ మొక్కల ప్రాధాన్యతను వివరిస్తూ, క్యాన్సర్ నివారణకు,గుండె పనితీరు మెరుగుదలకు ఉపయోగ పడే మొక్కలు పాఠశాలకు అందించామని అన్నారు.కార్యక్రమంలో సిజిఆర్ జిల్లా కోఆర్డినెటల్ శంకరయ్య,ఫీల్డ్ కో ఆర్డినేటర్లు కోటయ్య, యాకయ్యలు,సీనియర్ ఉపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరి బయగాని రాంమోహన్,ఫిజికల్ డైరెక్టర్ రాజకుమారి, ఉపాధ్యాయ బృందం జనార్దనా చారి, దేవుల,స్వప్న, ప్రకాష్,శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు,సారయ్య, జహెదా, సురేష్,బాబురావు,అనిత, మంజుశ్రీ, శంకర్, సుజాత,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### పంటలను నమోదు చేసుకోవాలి.. ఏఈఓ తిరుపతి



**ఎల్కతుర్తి. సెప్టెంబర్19(నినాదం న్యూస్):** రైతన్న లు వేసిన పంటలను వ్యవసాయ శాఖలో క్లస్టర్ వారిగా నమోదు చేసుకోవాలని ఏఈఓ తిరుపతి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలు సీసీఐ లేదా మార్కెడ్ కొనుగోలు చేయాలన్న, రైతు బంధు డబ్బులు రావాలన్న, సన్న వడ్లు కొనుగోలు. మీద బోనస్ పడాలన్న పంటలవారీగా రైతులందరూ రైతు వేదిక వద్ద లేదా గ్రామానికి వచ్చినప్పుడు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమాచారం. రైతులకు చేరవేసేందుకు వీడియో రూపంలో సమాచారాన్ని గ్రామాల వారీగా పంపించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# 22 నెలలైనా 22ఇండ్లు కట్టియ్యని మంత్రి

సీఎం డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటుపడ్డ మంథని ఎమ్మెల్యే

మీ కుటుంబానికి మాత్రమే అద్దాల మేడలు

పేదోడికి ఇండ్లు వద్దా

దసరాలోపు ప్రొసిడింగ్ పత్రాలు ఇచ్చి ఇండ్లకు ముగ్గులు పోయించాలి

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని సెప్టెంబర్ 19 (నినాదం)** 22నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో 22నెలల్లో22ఇండ్లను మంత్రి కట్టియ్యలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 90శాతానికి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీల్లోని పేద వరకు 420హామీల చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏనాడు న్యాయం చేయాలేదన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరీ చేస్తే ఇక్కడ మాత్రం 1400పై చిలుకు మాత్రమే మంజూరీ చేశారని, పక్కనే ఉన్న పెద్దపల్లిలో పూర్తి స్థాయిలో మంజూరీ చేశారని, రామగుండం నియోజక వర్గంలో కార్పోరేషన్ మినహా అన్ని మండలాల్లో మంజూరీ చేశారన్నారు. 22నెలల దగ్గర పడుతున్నా మానిఫెస్టో చైర్మన్ నిద్రపోతూ సీఎం రేవంతరెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటుపడ్డాడని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్ ప్రతిపక్ష పాత్ర పోషించనీయకుండా తండ్రి నుంచి ఇప్పటి వరకు నీచమైన సంస్కృతిని కొనసాగిస్తున్నాడని, ఇప్పటి వరకు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు విలేజ్‌లను కలుపుకుని 1341ఇండ్లకు మంజూరీ పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 22నెలల్లో పూర్తి చేయని మంథని ఎమ్మెల్యే రాబోయే మూడేళ్లలో ఎన్ని పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తమకు జవాబు చెప్పకపోయినా సమాజానికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దుద్దిళ్ల కుటుంబం ఒక్కటే అద్దాల మేడల్లో ఉంటే పేదోళ్లకు ఇండ్లు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు పూర్తి చేశారో ఎన్ని గృహ ప్రవేశం చేశారో సమాధానం చెప్పకుడా ప్రతి రోజు తమపై ఎలా దాడులు చేయాలే పుట్ట మధును ఎలా నిలువరించి అంతం చేయాలనే ఆలోచన తప్ప చిత్తశుద్ధితో పని చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ నియోజకవర్గంలో మానిఫెస్టో కమిటి ఛోర్‌మెన్‌గా ఉండి ఛోర్‌మెన్ వ్యవస్థనే కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణాలో దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుందని ప్రతి శుభకార్యాలు మొదలు పెట్టే ఆనవాయితీ ఉంటుందని,ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ద ఉంటే ఈ దసరాకు ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసి ఇండ్లకు ముగ్గు పోయాలని డిమాండ్ చేశారు.

## విచారణ వేగవంతం

-పెద్దపల్లికి సీ.బీ.ఐ అధికారులు



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 29 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హై కోర్టు లాయర్ వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణలో సి.బి.ఐ వేగం పెంచింది.శుక్రవారం సి.బి.ఐ అధికారులు పెద్దపల్లి జిల్లా కోర్టు కు వచ్చారు.హత్య కేసుకు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకు న్నారు.వామన్ రావు తండ్రి కిషన్ రావు ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాద దంపతుల హత్య కేసు విచారణను సి.బి.ఐ కి అప్పగించిన సంగతి తెలిసిందే. మొదటిసారిగా జిల్లాకు వచ్చిన సి.బి.ఐ అధికారుల బృందం వామన్ రావు స్వగ్రామం గుంజపడుగులో, మంథని కోర్టులో,హత్య జరిగిన ప్రదేశం కల్వచర్లలో విచారణ చేపట్టగా రెండో రోజు పెద్దపల్లి కోర్టులో హత్యకేసుకు సంబంధించిన పలు విషయాలను తెలుసుకున్నారు.సి.బి.ఐ అధికారుల వెంట గోదావరిఖని ఏ.సి.పి మడత రమేష్ తో పాటు పలువురున్నారు.

## జాబ్ మేళాతో 27 మంది యువతకు ఉపాధి

-కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-రీజనల్ టాస్క్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్19 (నినాదం):** టాస్క్ సెంటర్లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాతో 27 మంది యువతకు ఉపాధి లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నా రు.శుక్రవారం పెద్దపల్లి ఎంపీడీవో ఆవరణలో ఉన్న రీజనల్ టాస్క్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.టాస్క్ సెంటర్లో జరుగుతున్న ఇంటర్వ్యూల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెలీ పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ నందు కస్టమర్ సర్వీస్ అసోసియేషన్ కంటెంట్ మోడల్ అండ్ లిస్ట్ పోస్టుల భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహించామని అన్నారు.ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 117 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు.జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు,టాస్క్ ఇంచార్జి కౌసల్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కౌటాల సీఐకి సన్మానం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీఐ సంతోష్ కుమార్ ను మాలి సంఘం పెద్దలు, యువకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలతో కలసి సఖ్యతగా పనిచేస్తూ నేరాల నిర్మూలనకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదే నామ్ దేవ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ గుర్లే శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నికోడే గంగారం, మాజీ సర్పంచులు ఆదే శ్రీనివాస్, జ్యోతిరావు, సెండే నాందేవ్, ఆదే బాపూరావు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రిలో విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు







**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్19(నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ,ఆటలతో మురిసిపోయారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజనీ దేవి దంపతులు పాల్గొని, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు.బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీకని అన్నారు.చిన్నారులు పండుగల సారాన్ని తెలుసుకోవడం,ఆనందంతో పాటుగా సంప్రదాయాలను నేర్చుకోవడం ఎంతో ముఖ్యమనీ, పిల్లలకు ఆటల రూపంలోనే సంప్రదాయాలు,విలువలు నేర్పించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు. పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,ప్రతి పండుగను ఇలాగే సాంప్రదాయబద్ధంగా పిల్లలతో కలిసి జరుపుకోవడం గాయత్రి విద్యానికేతన్ ప్రత్యేకతని తెలిపారు.విద్యార్థుల్లో పండగల పట్ల అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టీఎల్‌ఎం మేళా ప్రారంభం







**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతి నిధి, సెప్టెంబర్ 19(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో శుక్రవారం జిల్లా స్థాయి టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ (టీ ఎల్ ఎం) మేళాను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అధునాతన బోధనా పద్ధతులను అలవర్చుకుని విద్యార్థులకు విషయ పరిజ్ఞానం మీద అవగాహన కల్పించాలని సూచించారు. జీ.వో నెం 317 వలన వెనకబడ్డ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని, దాన్ని సరిచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.పిఎంశ్రీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అనేక పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా భవనాలు శిథిలమైన పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, జిల్లా పరీక్షల సహాయ అధికారి ఉదయ్ బాబు, ఎంఈవోలు ప్రభాకర్, హన్మంతు, జయరాజ్, శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ మహేశ్వరి, యుఎన్ చారి, ఏటుకూరి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సేవా గుణాన్నిఅలవర్చుకోవాలి





**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 19 ( నినాదం ):** ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు అన్నారు .శుక్రవారం కళాశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక సేవ నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. అదేవిధంగా కళాశాలలో బి జెడ్ సి ఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శ్రీవల్లి తమిళనాడు రాష్ట్రం తంజావూరు పట్టణంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్య శిబిరానికి ఎంపికైనట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ప్రోగ్రాం ఆఫీసర్లు మధుసూదన్, సృజన, అధ్యాపకులు చక్రవర్తి, భద్రు నాయక్ , రవి, ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త మానవజాతికి కరుణామూర్తి



**మంథని సెప్టెంబర్ 19( నినాదం):** మహమ్మద్ ప్రవక్త మానవజాతికి కరుణామూర్తి అని జమాతే ఇస్లామీ హిందూ అధ్యక్షుడు మహమ్మద్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. మహమ్మద్ ప్రవక్త ముస్లింల దేవుడే కాదని, ఆయన అందరివాడని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ వసియోద్దీన్, కార్యదర్శులు అఫ్జల్, ఖలీల్ ఖాన్, ప్రచార కార్యదర్శి అలీం ఖాన్, మహిళా అధ్యక్షురాలు తాహెసిన్ సాహెబ్, గౌసియా బేగం, ఆఫ్రిన్ పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్





వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు

క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 19(నినాదం):** క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ము స్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో ఎస్జీఎఫ్ 14, 17 సం వత్సరాల బాల బాలికల వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు హాజరై ప్రారంభించారు. అనంతరంఆయనమాట్లాడుతూ, క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని,మానసి క ఉల్లాసానికి దోహదపడుతుందని అ న్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డి బి సి డి వో రం గారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, గౌట్ స్కూల్ హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా డివైస్ అక్క పాక సురేష్,జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మ ణ్, మం డల విద్యాధి. కారి ఆరెపల్లి రాజయ్య, సర్పంచుల ఫోరం మా జీ అధ్యక్షులు అజయ్ గౌడ్, గాజుల రాజ మల్లు,సాయిరి మహేందర్, పెద్దన్న, స్పోర్ట్స్ క్లబ్ కా ర్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, గు ణపతి, పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి సురేందర్, అధ్యక్షులు దాసరి రమేష్,వ్యాయమ ఉపాధ్యా యులు సీనియర్ క్రీడాకారులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో వంటల పోటీలు



**చింతపల్లి, సెప్టెంబర్ 19(నినాదం) :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం వంటల పోటీలును నిర్వహించారు. పోషకాహారం పట్ల బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. లోప పోషణ కలిగిన చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సుగుణ, డాక్టర్ వంశీ, లు మాట్లాడుతూ తల్లిదండ్రులు పోషక ఆహారం తీసుకోవడంతో పాటు తమ పిల్లలకు కూడా పోషకాహారం అందించాలని సూచించారు. ప్రధానంగా చిన్నారులకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మ,అంగన్వాడి ఉపాధ్యాయులు శారద, పద్మ, స్వప్న, లీల, వసంత, యాదమ్మ, మమత, ఏఎన్ఎం, లు ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

-ముఖ్యఅతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి




**గోదావరిఖని సెప్టెంబర్ 19 (నినాదం) :** స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో గోదావరిఖని కళ్యాణ్‌నగర్ ఏరియాలో నేడు ముందస్తుగా బతుకమ్మ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి కళ్యాణ్‌నగర్ మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత హర్షోల్లాసంగా మార్చారు.ఈ వేడుకలకు ప్రధాన అతిథిగా బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, బతుకమ్మ పూలను సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ %-% "తెలంగాణలో ప్రజలందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటి అన్నారు. ఈ పండుగ ద్వారా మహిళా శక్తి, సంస్కృతి, సంప్రదాయాల ప్రతిభ వ్యక్తమవుతుంది" అని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలకు పెద్ద ఎత్తున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. పూల పరిమళాలతో కళ్యాణ్‌నగర్ మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయిందన్నారు...ఈ కార్యక్రమంలో మహిళలు మంజుల రాణి, జయశ్రీ, పద్మజ, స్వప్న, అక్షిత ,ఎస్ రోజా, మమత,స్వప్న, రమ కాంతా దేవీ,శ్రీ లత,అప్పాల రాణి,సంతోషిణి,స్వాతి ,రాణి,స్రవంతి, అన్నపూర్ణ, విద్య , వసంత, సుహాసిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల హౌస్ అరెస్టులు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 18( నినాదం):** హైదరాబాదు ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వెళుతున్న టీచర్లను హౌస్ అరెస్టు చేస్తున్నారు, హౌస్ అరెస్టు చేశారు. ఈదులగూడ అంగన్వాడీ టీచర్ బొంద పార్వతిని అదుపులోకి తీసుకుని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ, తడకమళ్లలో అహ్మదిబేగం, సోమేశ్వరి, సీతారాంపురం, బంగారుగడ్డలో సోమేశ్వరి, యాదాబాయిలను ఇంటి వద్ద రూరల్ పోలీసులు ఉంచారు. ప్రజా పాలన ప్రభుత్వం ఇలా చేయడం కరెక్ట్ కాదు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంద పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ అన్నారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రారంభించాలనుకున్న ప్రభుత్వం విద్యా శాఖ పాఠశాలలో నిర్వహించడాన్ని ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీలకే ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ ఉండాలని కోరారు. అనేక సమస్యలున్నాయని వాటి పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేసేందుకు వెళుతుంటే అడ్డుకోవడం ప్రజాపాలన కాదని వారన్నారు.

## ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్



**మంథని టౌన్ సెప్టెంబర్ 19 (నినాదం):** అంగన్వాడి సమస్యల పరిష్కారం కొరకై ప్రజా భవన్ ముట్టడిలో భాగంగా మంథనిలో శుక్రవారం ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాటాడుతూ ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించడంతోపాటు పలు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలను కలుపుకొని ప్రజా భవన్ ముట్టడించాలని పిలుపులో భాగంగా ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పోలీసుల అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు ప్రజాసంఘాల నాయకులుగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా నాయకులు మంథని లింగయ్య ,డివైఎఫ్ఐ నాయకులు గొర్రెంకల సురేష్ లో ఉన్నారు.

## యూరియా కేటాయింపు ఒకచోట దిగుమతి మరొకచోట


**మిర్యాలగూడ సెప్టెంబర్ 19 (నినాదం) :** మిర్యాలగూడ ప్రాంతంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలన సూచిస్తున్న యూరియా సరఫరాలో మరో లారీ పక్కదారి పట్టిన సంఘటన మిర్యాలగూడ మండలంలో చోటుచేసుకుంది.. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గల మోహన్ ఫెర్టిలైజర్స్ దుకాణానికి కేటాయించిన యూరియా లారీ ఆ షాపులో దిగకుండా మరో చోట బొట్య నాయక్ తండ ప్రాంతంలో గురువారం సాయంత్రం దిగుమతి అయింది . కాగా బస్తాలను శుక్రవారం ఉదయం 11 గంటల వరకు కూడా రైతులకు బట్వాడా చేయలేదు. గూడూరు గ్రామంలో ఎరువుల దుకాణంలో దింపాల్సిన యూరియా తండా లో ఎరువుల షాపు గోదాముగా బోర్డు తగిలించి దిగుమతి చేశారు.

## న్యాయవాదుల పై జరిగే దాడులకు నిరసనగా నిరాహార దీక్ష

న్యాయ అన్యాయాలను నిరూపించే న్యాయవాదుల కె రక్షణ లేదు

న్యాయవాదుల ప్రత్యేక రక్షణ చట్టం వెంటనే ఆచరణలో పెట్టాలి

మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్





**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో 19 సెప్టెంబర్(నినాదం):** అనునిత్యం వందలాది మంది కక్షి దారులు న్యాయం కోసం న్యాయస్థా నాలను ఆశ్రయిస్తారు భాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా న్యాయవాదులు నిలబడతారు . అలంటి అత్యుత్తమ న్యాయ వృత్తిని చేపట్టి అందరికి అందుబాటులో ఉండి ప్రజల పక్షాన నిలబడే న్యాయవాదులకు రక్షణ లేకపోతే న్యాయాన్ని కాపాడేది ఎవరు. ప్రభుత్వ ఉద్యోగులకు, వైద్య వృత్తిలో ఉన్నవాళ్లకు రక్షణ చట్టం ఉంది కాని న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకు రక్షణ ఎక్కడుందని మంచిర్యాల బార్ అధ్యక్షులు బండవరం జగన్ అన్నారు .గత కొన్ని నెలలుగా తెలంగాణ వ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా నిత్యం న్యాయవాదులపై దాడులు జరగడం చూస్తు న్నాం. నిన్నటికి నిన్న ఒకే రోజు తెలంగాణ రాష్ట్రంలో వేరు వేరు బార్ అసోసియేషన్ పరిధిలో నాగర్ కర్నూల్‌లో మరియు నాంపల్లి క్రిమినల్ కోర్ట్స్ అడ్వకేట్స్ పై దాడులు జరిగాయి. ఈ క్రమంలో ఈ దాడులను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్ట్స్ లలో విధులను బహిష్కరించాలని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ విధులను బహిష్కరించడం జరిగింది. అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ని వెంటనే అమలు పరచాలని కోరుతూ మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేసుకొని ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు పరచకపోతే భవిష్యత్తులో నిరవధిక నిరాహార దీక్షలు మరియు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండవరం జగన్, ట్రెజరర్ దత్తాత్రేయ, స్పోర్ట్స్ సెక్రటరీ రంగు వేణు కుమార్, లైబ్రరీ సెక్రటరీ రంజిత్ కుమార్ గౌడ్, %జుజ% మెంబర్ పెసర శ్రీకాంత్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు గాజుల రమణారెడ్డి, సంతోష్ గౌడ్, సెల్వరాజ్, అగల్వాటీ సత్యనారాయణ పాల్గొన్నారు. నిరాహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులందరికి ఆసిఫాబాద్ జిల్లా బార్ అసోసియేషన్, బెల్లంపల్లి, లక్సెట్టిపేట్, చెన్నూర్ బార్ అసోసియేషన్లు మరియు మంచిర్యాల మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రరావు, కొత్త సత్తయ్య, కర్రె లచ్చన్న, ఆకుల రవీందర్ ,కోట మల్లయ్య ,గడిగొప్పుల మురళీధర్, సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు వారి సంఘీభావం తెలిపి పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం) :** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటా ను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలని సూచించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**

# ఉత్తమ పోలీసులకు అవార్డులు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్19 (నినాదం):** విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రాచకొండ పోలీస్ కమీషనరేట్ నేరెడ్ మెట్ లో శుక్రవారం రాచకొండ సీపీ సుధీర్ బాబు చేతులమీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సేవా పతకాలను అందుకున్న వారిని సిపి అభినందించారు. అనంతరం వారితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాల ద్వారా గుర్తిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం 2025 మరియు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పథకాలు వచ్చిన వారికి ఉత్తమ సేవ పథకాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగా రాచకొండ కమీషనరేట్ పరిధిలో 65 మంది పోలీసు సిబ్బందికి పతకాలు అందచేశామన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి అడిషనల్ డీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని, అదేవిధంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా బాగా పనిచేసి ప్రజలకు మెరుగైనా సేవలు అందించి ప్రభుత్వము నుంచి మరిన్ని పతకాలు సాధించాలన్నారు. అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలను అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం భువనగిరి ఏసిపిగా పని చేస్తున్న రాహుల్ రెడ్డి ఐపిఎస్ కి అడిషనల్ ఎస్పీ ప్రమోషన్ రావడంతో సిపి గారు అతన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ , మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎస్వోటి డీసీపీ రమణ రెడ్డి, ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి, ట్రాఫిక్ ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసమే అంగన్వాడీ కేంద్రాలు

**అడిషనల్ కలెక్టర్ డా.అశ్విని తానాజీ వాకడే**



**కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం) :** మహిళలు , చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని అడిషనల్ కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. కరీంనగర్లోని 48వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, పిల్లల మానసిక వికాసానికి దోహదపడే ప్రోగ్రాములు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ డీ.అనూప్ కుమార్, సిపిఓ అధికారిని ,వరి సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రణవ్, మెప్మ సీఈఓ స్వప్న, ఆర్.పిలు రమాదేవి, ఉమాదేవి, వనిత, ఏఎన్ఎం పులమ్మ అంగన్వాడీ టీచర్ వనజ , పిల్ల తల్లులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాల సాధనకై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష.. ఇంటర్మీడియట్ శాఖపై సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్19 (నినాదం) :** పెద్దపెల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని,ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులుతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు అందించిందని, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు,అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన,టీ.జీ డబ్ల్యూఐ డిసి ఈ ఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**




**కోదాడ సెప్టెంబర్ 19(నినాదం):** స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పితృ మహాలయ పక్షాల సందర్భంగా రాయపూడి నాగేశ్వరరావు ఉదయలక్ష్మి , హిమబిందు జ్ఞాపకార్థం శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నధాన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ సర్పంచ్ పైడిమరి సత్తిబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పేదలకు వికలాంగులకు కార్మికులకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప విషయమని కార్యక్రమాన్ని నిర్వహించిన రాయపూడి కుటుంబ సభ్యులను వారు అభినందించారు పందిరి సత్యనారాయణ చీదెళ్ళ హనుమంతరావు బండారు శ్రీనివాసరావు ఓరుగంటి కిట్టు దేవర్శెట్టి శంకర్రావు శ్రీకాకుళం బ్రహ్మం కొత్తూరు శీను హైమావతి యాదా సుధాకర్ రాయపూడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల ,సెప్టెంబర్ 19( నినాదం) :** చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మెడిపల్లి సత్యం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది.. అలాగే పలు కుల సంఘం భవనాలకు, అంగనవాడి కేంద్రాలకు, మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.. మల్యాల లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి, లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, శనీగరపు తిరుపతి , మేక లక్ష్మణ్, సింగల్ విండో చైర్మన్లు చంద్రశేఖర్, ముత్యాల రామలింగ రెడ్డి, మిట్టీ శ్రీనివాస్, కనకట్ల జలంధర్ కులకాని మారుతి, ముప్పరపు సాగర్, సంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, నాగుల పేట సంజీవ్, హరినాథ్, నులుగొండ సురేష్, ప్రసాద్ ,ఎండి ఇమామ్, మరాటి లక్ష్మీనారాయణ, సుల్తాన్ సుదర్శన్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి, యాగండల సుమన్ గౌడ్, కిషన్ రెడ్డి, సుల్తాన్ లచ్చయ్య, తిరుపతి, రమేష్ నరసయ్య, ముద్దం శ్రీనివాస్, నరేష్, రాజేశ్వర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# దమ్మురేపుతున్న శాన్వీ శ్రీవాస్తవ



ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆమె తెలుగు సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. ఇంతరభాషల్లో సినిమాలు చేస్తుంది. కానీ అక్కడ కూడా స్టార్ గా ఎదగలేకపోయింది. లవ్లీ సినిమా గుర్తుందా.? అది సాయి కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాకు బీఏ జయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది శాన్వీ శ్రీవాస్తవ. తొలి సినిమాతోనే తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది. ఆతర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. సుశాంత్ అడ్డా, మంచు విష్ణు రౌడీ, మరోసారి ఆదితో ప్యార్ మే పడిపోయానే సినిమాల్లో నటించింది. కానీ అవేమి వర్కౌట్ కాలేదు. దాంతో కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆ మధ్య అతడే శ్రీమన్నారాయణ డబ్బింగ్ మూవీతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ సమయంలో శాన్వీ మాట్లాడుతూ తెలుగులో అవకాశాలు రావడం లేదు అని కన్నీళ్లు పెట్టుకుంది. తనకు ఎందుకు ఛాన్స్ లు రాలేదో అర్థం కావడం లేదు అని స్టేజ్ పైనే కన్నీళ్లు పెట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు కన్నడలోనే సినిమాలు చేస్తుంది. అక్కడ కూడా ప్రస్తుతం శాన్వీ శ్రీవాస్తవకు చెప్పుకోదగ్గ సినిమాలు రావడం లేదు. సోషల్ మీడియాతోనే ఈ చిన్నది కాలం గడిపేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# కల్కి నుంచి దీపికా పదుకొణె అవుట్



కల్కి' 2898 సినిమా సీక్వెల్ నుంచి ప్రముఖ నటి దీపికా పదుకొణెను తొలగిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. కల్కి ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్రలో నటించిన దీపికా రెండో భాగంలో నటించట్లేదని వైజయంతీ మూవీస్ గురువారం వెల్లడించింది. ఒక ప్రాజెక్ట్‌కు పూర్తి కమిట్‌మెంట్ అవసరమని కానీ దీపికాతో ఆ కమిట్‌మెంట్‌ను కొనసాగించలేకపోయామని నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే దీని వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం వైజయంతీ వెల్లడించలేదు. మరోవైపు తన రెమ్యునరేషన్ పెంచాలని రోజుకు కేవలం ఏడు గంటలే పనిచేస్తానని అలాగే తనతో వచ్చే 25 మంది టీమ్‌కు ఫైవ్ స్టార్ వసతులు కావాలని దీపికా డిమాండ్ చేసిందని కొన్ని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై దీపికా పదుకొణె కానీ ఆమె బృందం కానీ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. ఈ వివాదంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చ నడుస్తుండగా.. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ కల్కి సినిమాలోని ఒక వీడియోని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. కృష్ణుడు అశ్వత్థామతో చెప్పిన 'కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు, నీ కర్మను నువ్వు అనుభవించాల్సిందే' అని చెప్పే డైలాగ్‌ను షేర్ చేశాడు. దీనికి 'జరిగిన దాన్ని మనం మార్చలేం, కానీ తర్వాత ఏం జరగాలో మనమే నిర్ణయించుకోవచ్చు' అని రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌ను నాగ్ అశ్విన్ దీపికాను ఉద్దేశించే పెట్టారని పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# ఎన్ని ఏమైనా క్రెడిట్ మాత్రం అరవింద్‌కే

**బండ్ల గణేశ్**



చిన్న సినిమాగా వచ్చి టాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'లిటిల్ హార్ట్స్' ఈ చిత్రంపై టాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ మౌళి తనుజ్, శివానీ నాగారం ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సాయి మార్తాండ్ దర్శకత్వం వహించగా.. ఆదిత్య హాసన్ నిర్మించారు. రాజీవ్ కనకాల, అనితా చౌదరి, సత్య కృష్ణన్ వంటి నటులు కూడా ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం యూత్ ఎంటర్‌టైనర్‌గా వచ్చి సూపర్‌హిట్‌ను అందుకుంది. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను గురువారం ఏర్పాటు చేశారు మేకర్స్. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ రాగా.. బండ్ల గణేష్, అల్లు అరవింద్ ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. అయితే ఈ వేడుకలో బండ్ల గణేష్ మాట్లాడుతూ.. అల్లు అరవింద్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. లిటిల్ హార్ట్స్ సినిమాను ప్రమోట్ చేసి ఇంత పెద్ద హిట్ చేసింది బన్నీ వాసు, వంశీ నందిపాటి అయిన క్రెడిట్ మొత్తం అరవింద్‌కే పోతుంది. వాళ్లు ఎంత కష్టపడిని చివరికి ఇది అరవింద్ సినిమా అంటున్నారు. దాంతో క్రెడిట్ అల్లు అరవింద్‌కే వస్తుంది అంటూ ఆటపట్టించాడు బండ్ల గణేష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# కాంతార చాప్టర్-1 ముహూర్తం ఫిక్స్




కన్నడ నుంచి రాబోతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'కాంతార: చాప్టర్ 1' ఒకటి. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమాని హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. వరల్డ్‌వైడ్‌గా అక్టోబర్ 02 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12.45 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది.

# కుర్రకారులకు హీటెక్కిస్తున్న అనుపమ పరమేశ్వరన్



అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింపుల్‌గా కనిపిస్తూనే కుర్రకారు మనసుదోచేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు చుడీదార్‌లో తన అంద చందాలతో మతి పోగొడుతుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. అందులో ఒకటి డిజాస్టర్ అయినా మరో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ మరింత ఫామ్‌లోకి వచ్చిందనే చెప్పాలి. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. రీసెంట్‌గా పరదా మూవీతో తెలుగు అభిమానులను పలకరించింది ఈ బ్యూటీ కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కానీ కిష్కిందపురి సినిమాతో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకొంది. ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీతో మంచి ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారు. దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ బ్లాక్ బస్టర్స్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది.

# మోహన్‌లాల్ వృషభ ట్రైలర్ విడుదల



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'వృషభ'. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీ టీజర్ చూస్తుంటే.. మోహన్‌లాల్ ఇందులో యోధుడి పాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్‌గా ఉన్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787